ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను
విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 22 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 185 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 28న ఒకరోజు పర్యటనకు హైదరాబాద్‌కు రాష్ట్రపతి

రాష్ట్రపతి రాకతో ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష



# జమిలి ముసుగులో దేశాన్ని కబళించే కుట్ర

-ఏచూరి ఉండివుంటే ఇలంటి వాటిపై పోరాడేవారు

-ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది

-సీతారాం ఏచూరి సంస్మరణ సభలో సిఎం రేవంత్



**హైదరాబాద్,సెప్టెంబర్21(అక్షరం న్యూస్):** జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబలించాలని బీజేపీ చూస్తోందని.. ఇలాంటి సమయంలో సీతారం ఏచూరి లేకపోవడం దేశానికే తీరని లోటు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రాల మధ్య ఐక్యత దెబ్బతీసే కుట్ర జమిలి ఎన్నికల రూపంలో ఇప్పుడు జరుగుతుందని ఆయన చెప్పుకొచ్చారు. యూనియన్ ఆఫ్ స్టేట్స్ స్పిరిట్ ను దెబ్బతీసేందుకే బీజేపీ ఈ ఎన్నికల కుట్ర చేస్తోందన్నారు. జమిలి ఎన్నికలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇలాంటి ప్రజాస్వామిక వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేయడానికి సీతారాం లేకపోవడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు. రవీంద్రభారతిలో శనివారం జరిగిన సీతారాం ఏచూరి సంస్మరణ సభకు రేవంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. చనిపోయాక కూడా ప్రజలకు ఉపయోగపడ్డ గొప్ప నేత సీతారం ఏచూరి అని కొనియాడారు.కమ్యూనిస్టు నేత సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశలోనే రాజకీయాల్లో అడుగుపెట్టిన సీతారాం ఏచూరి దాదాపు నాలుగు దశాబ్దాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఏచూరి సేవలు మరువలేనివని, దేశంలో అందరికీ సుపరిచితులయ్యారని చెప్పారు. సీతారాం ఏచూరి లోటు పూడ్చలేనిదని సిఎం అన్నారు. దేశంలో ఏచూరి లాంటి వ్యక్తులు చాలా అరుదు అని గుర్తుచేశారు. రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్ తీసుకురావడంలో ఆయన కృషి గొప్పదని వివరించారు. గతంలో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో కమ్యూనిస్టుల పాత్ర చాలా కీలకమన్నారు. ఉపాధి హామీ, ఆహార భద్రత పథకాలు కమ్యూనిస్టుల ఆలోచనలతోనే వచ్చాయన్నారు. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని ఈ రోజుల్లో సీతారాం ఏచూరి ఒకే పార్టీలో ఉన్నారని... ఉన్నత కుటుంబంలో పుట్టి.. అణగారిన వర్గాల

## లడ్డూ వ్యవహారంలో దోషులను వదిలేది లేదు

-ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి తీరుతాం

-లోతుగా విచారణ జరగాల్సిన అవసరం ఉంది

-అన్ని దేవాలయాల్లో పరీక్షలు, సంప్రోక్షణ కార్యక్రమాలు

-ఆరోపణలు వస్తే ఎదురుదాడితో జగన్ విమర్శలు

-మండిపడ్డ సిఎం చంద్రబాబు నాయుడు





**అమరావతి,సెప్టెంబర్21(అక్షరం న్యూస్)** : తిరుమల లడ్డూ వ్యవహారంలో దోషులను వదిలేది లేదని, ఎంతటి వారైనా కఠినంగా చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి తీవ్రంగా స్పందించారు. తిరుమల లడ్డూ విషయంలో జగన్ చర్యల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. ఇది చాలా సున్నితమైన అంశం అని, దీనిపై లోతుగా విచారణ జరగాల్సిన అవసరం

## కొండా లక్ష్మణ్ బాపూజీకి సీఎం రేవంత్ నివాళి



## మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్కిల్స్

ఐటిఐల్లో సిలబస్ మార్పులు చేయాలి

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచన



**హైదరాబాద్,సెప్టెంబర్21(అక్షరం న్యూస్):** మార్కెట్ అవసరాలకు అనుగుణమైన కోర్సులను ఐటీఐ ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోర్సులకు అవసరమైన సిలబస్ రూప కల్పనకు కమిటీని నియమించి, నిపుణులు, విద్యా వేత్తలు సలహాలు, సూచనలు స్వీకరిం చాలని ఆదేశించారు. సచివాలయంలో కార్మిక, ఉపాధి క ల్పన శాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహి ంచారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రతి ఐటీఐ కళాశాలలకు ప్రిన్సిపాళ్లు ఉండేలా చూడాలని, శిక్షణ తీసుకుంటున్న వారికి సమగ్రమైన శిక్షణ అందేలా జాగ్రత్తపడాలని సూచించారు. ఐటీఐ కళాశాలల పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. ఐటీఐ, ఏటీసీలేని అసెంబ్లీ సెగ్మెంట్లను గుర్తించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరం మినహా 100 నియోజకవర్గాల్లో ఐటీఐ, ఏటీసీలు ఉండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ, ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధి విధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## ఢిల్లీ సిఎంగా అతిశీ ప్రమాణం



న్యూఢిల్లీ,సెప్టెంబర్21: దేశ రాజధాని ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా అతిశీ శనివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. దేశ రాజధానికి 8వ యువ ముఖ్యమంత్రి ఆమెనే కావడం విశేషం. అతిషితోపాటు కేబినెట్‌లో కొత్త ముఖాలకు చోటిచ్చారు. నూతన మంత్రులుగా సౌరభ్ భరద్వాజ్, కైలాష్ గహ్లోత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, ముఖేష్ అహ్లావత్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోదియా, ఆప్ నేతలు హాజరయ్యారు. షీలాదీక్షితత్, సుష్మాస్వరాజ్ తరవాత అతిషి ఢిల్లీ మూడో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు.

## ఐటిడిఎను బలోపేతం చేస్తాం: సీతక్క



**ఆదిలాబాద్,సెప్టెంబర్21:** ఆదిలాబాద్ జిల్లా అంటే సీఎం రేవంత్ రెడ్డికి అమితమైన ప్రేమ అని మంత్రి సీతక్క అన్నారు. త్వరలో ఈ ప్రాంత సమస్యలను గుర్తించి సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. శనివారం ఉట్నూర్‌లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐటీడీఏ నిధులకు నోచుకోలేదని.. తమ ప్రభుత్వంలో ఐటీడీఏను బలోపేతం చేసి ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆదివాసులపై అఘాయిత్యాలకు పాల్పడు తున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## శ్రీవారి లడ్డూలో కల్తీతో మహాపచారం

ప్రాయశ్చిత్త దీక్షకు పవన్ నిర్ణయం

నేటి నుంచి 11 రోజులపాటు దీక్ష

తరవాత శ్రీవారిని దర్శించుకుంటానని వెల్లడి



## అమృత్ టెండర్లపై కెటిఆర్ దుష్ప్రచారం

నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా

లేకుంటే కెటిఆర్ రాజీనామా చేస్తారా

కెటిఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేస్తా

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



# జమిలి ముసుగులో దేశాన్ని కబళించే కుట్ర

వారి కోసం సీతారాం ఏచూరి పోరాడారని అన్నారు. సీతారాం ఏచూరి జీవితం యువనాయకులకు ఆదర్శమని అన్నారు. ఈ సభలో ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తాను,సీతారాం జేఎన్ యూలో చదువుకున్నామని ..అక్కడే వారితో పరిచయం ఏర్పడిందని తెలిపారు. ఇందిరాగాంధీ యూనివర్సిటీకి వీసీ గా ఉన్నారని.. ఆమె రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చామన్నారు. ఎమర్జన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసి.. ఎత్తివేసిన తరువాత కాలేజీలో చేరామన్నారు. ఏచూరికి హైదరాబాద్ లోనే వామపక్ష భావాలు ఉండేవని.. ఆయన మూడుసార్లు జేఎన్‌యూ అధ్యక్షులుగా పనిచశారని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. క్యాంపస్ లో విద్యార్యుల అణచివేత ఉండొద్దని పోరాటం చేశారు సెక్యూలర్ ప్రజాస్వామిక విలువలు కాపాడటానికి అన్ని పార్టీలను ఏకం చేయడానికి ఏచూరి ఎంతో కృషి చేశారని తెలిపారు. తేడాలు పక్కనపెట్టి దేశాన్ని కాపాడుకోవడమే ఏచూరికిచ్చే నివాళి అని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సామాజిక న్యాయం ప్రమాదంలో ఉన్నాయని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరుగుతుందని హెచ్చరించారు. ఈ నాలుగు విషయాలు ఏచూరి మన ముందు నిర్దేశిరచిన లక్ష్యాలు అని చెప్పారు. తేడాలను పక్కనపెట్టి దేశాన్ని కాపాడుకోవడమే మన ఏచూరికి ఇచ్చే నివాళులు అని అన్నారు.
సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ శనివారం రవీంద్రభారతిలో సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీతారాం ఏచూరికి నివాళి అర్పించారు.

## లడ్డూ వ్యవహారంలో దోషులను వదిలేది లేదు

ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రోజూ మూడుసార్లు పరీక్షలు చేశామని ఎవరిని మభ్యపెడుతున్నారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ ఏడు కొండలను.. రెండు కొండలు అన్నాడని.. అప్పుడు పోరాడామని సీఎం చెప్పారు. అమరావతిలో రూ. 250 కోట్లతో శ్రీవారి టెంపుల్ కడదామని భావిస్తే.. దానిని కుదించారన్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో పరీక్షలు, సంప్రోక్షణ కార్యక్రమాలు చేపడతామని సీఎం చెప్పారు.జగన్ పాలనలో దేవుళ్ల విగ్రహాలను ధ్వంసం చేసే ఎన్నో దుస్సాహాలు
చేశారని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. తిరుమల వెంకన్న స్వామితో ఎవరూ ఆటలాడకూడదన్నారు. రాష్ట్రంలోని దేవాలయాలు అన్నింటిలో తనిఖీలు చేపిస్తున్నామని సీఎం చెప్పారు. కిలో 600 రూపాయలు పైన అమ్మే నెయ్యి 320 రూపాయలకే ఎలా లభించిందని సీఎం ప్రశ్నించారు. రివర్స్ టెండరింగ్ పేరుతో వ్యవస్థలన్నిటిని సర్వనాశనం చేశారంటూ జగన్‌పై సీఎం చంద్రబాబు ఫైర్ అయ్యారు. తిరుమల పవిత్రతను కాపాడే అంశంపై వేద పండితులు, మఠాధిపతులతో చర్చలు జరుపుతామన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో అనేక అపచారాలు జరిగాయని సీఎం చంద్రబాబు విమర్శించారు. రామతీర్థంలో రాములవారి విగ్రహ తల తొలిగిస్తే దిక్కులేకుండా పోయిందన్నారు. నిందితులపై కనీసం చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇలా ఒక్కటని కాదు.. నాటి ప్రభుత్వం చెయ్యని తప్పులేదని సీఎం అన్నారు. నాడు ప్రజల సెంటిమెంట్స్‌తో ఆడుకున్నారని.. ప్రజల మనోభావాలకు విలువ ఇవ్వలేదని విమర్శించారు. పోలవరం, అమరావతి నాశనం చేసి.. వాటిపైనా ఎదురుదాడి చేసి తప్పుడు ప్రచారం చేశారని జగన్ పాలనా తీరును సీఎం చంద్రబాబు తూర్పారబట్టారు. జగన్ తన సొంత బాబాయి హత్య విషయంలో ఎలా బుకాయించారో.. నేడు ప్రకాశం బ్యారేజీలో బోట్ల విషయంలోనూ అలాగే మాట్లాడుతున్నారని విమర్శించారు. అందుకే వీళ్లను కొలంబియా నేరస్తుడు, మాఫియా డాన్ పాబ్లో ఎస్కోబార్‌తో పోల్చానని సీఎం చంద్రబాబు చెప్పారు. తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో ఎన్‌డీడీబీ రిపోర్ట్ ఇస్తే దానిపై సమాధానం చెప్పకుండా బుకాయించే వాళ్లను ఏమనాలని ప్రశ్నించారు. రూ. 320 కే కిలో ఆవు నెయ్యి ఎలా వస్తుందని సీఎం ప్రశ్నించారు. శ్రీవారికి నైవేద్యంగా పెట్టే లడ్డూ తయారీలో రివర్స్ టెండర్లు ఏంటని ప్రశ్నించారు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి కదా అని అన్నారు. తప్పు చేసింది కాక.. ఇది డైవర్షన్ పాలిటిక్స్ అని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారంటూ జగన్ తీరుపై సీఎం చంద్రబాబు ఫైర్ అయ్యారు. ప్రభుత్వం మారిన వెంటనే తిరుమలను ప్రక్షాళన చేయమని కొత్త ఈవోకు చెప్పానన్నారు. ఆయన అనేక చర్యలు తీసుకున్నారని సీఎం చెప్పారు. లడ్డూ నాణ్యతను పెంచారన్నారు. పలు కంపెనీలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టారన్నారు. లడ్డూ నాణ్యత కోసం నందిని నుంచి నెయ్యి కొనుగోలు చేశారన్నారు. ఈవో టీటీడీనీ ప్రక్షాళన చేశారు కానీ.. ఇవన్నీ బయటకు వచ్చి చెప్పలేదన్నారు. ఇప్పుడు ఆ ఏడు కొండలవాడే తనతో లడ్డూ వ్యవహారంపై మాట్లాడించారేమో అని సీఎం అన్నారు. ఆ దేవుడే తన నోటి నుంచి నిజాలు చెప్పించాడేమోనని అన్నారు.'ఆ దేవుడే నా నోటి నుంచి నిజాలు చెప్పించాడు. మనం నిమిత్తమాత్రులం మాత్రమే. దేవుడే అన్నీ చేయిస్తాడు. టీటీడీ విషయంలో నెక్ట్స్ ఏం చేయాలి? ఎలా చేయాలి? అనేది చర్చిస్తున్నాం. జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ పండితులతో చర్చించి సంప్రోక్షణ ఎలా ఉండాలో నిర్ణయిస్తాం. ఇప్పటికే ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నాం.' అని సీఎం చంద్రబాబు చెప్పారు. సుబ్బారెడ్డికి జగన్ ఎలా సర్టిఫికెట్ ఇస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. తిరుమలలో ఏం సంప్రదాయాలను వీళ్లు పాటించారని నిలదీశారు. తిరుమల సెట్‌ను ఇంట్లో వేసుకున్నవారిని ఏమనాలని నిలదీశారు. కేరళ గురువాయూర్ టెంపుల్‌లో చొక్కా విప్పి వెళ్లాలని.. అది సంప్రదాయం అని.. అందరూ పాటించాలన్నారు. ప్రతి మతానికి కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నాయన్న సీఎం.. వాటిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. శ్రీవారి లడ్డూ కంటే బాగా చేయాలని చాలా మంది ప్రయత్నం చేశారని.. కానీ సాధ్యం కాలేదన్నారు. 1817 నుంచి శ్రీవారి లడ్డూ అక్కడ తయారవుతోందన్నారు. అయోధ్యలో కూడా తిరుమల లాంటి లడ్డూ తయారు చేయాలని చూశారని.. కానీ సాధ్యం కాలేదన్నారు. తాను ఏ పని చేసినా
మనసులో వెంకటేశ్వర స్వామిని స్మరించుకున్నాకే పని మొదలు పెడతానని సీఎం చంద్రబాబు చెప్పారు. తమ ఇంటి ఇలవేల్పు వెంకటేశ్వర స్వామి అని అన్నారు. తన చిన్నతనంలో తన ఇంటి దగ్గర నుంచి చూస్తే తిరుమల కొండ కనిపించేదని చెప్పారు. అందుకే తిరుమల పవిత్రతను దెబ్బతీసిన వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

## తిరుమలలో అన్యమతస్థుల వల్లనే ఈ దుస్థితి !



తిరుమల లడ్డూకు జరిగిన అపచారం విషయంలో నిజానిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. కల్తీ నెయ్యి అదికూడా జంతువుల కొవ్వు కలిపిన నెయ్యి వాడిన విషయం కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసింది. ఇందులో దోషం ఉంటే గత ఐదేళ్లుగా సాగిన వ్యవహారంపై నిజాయితీగా విచారణ జరగాలి. దోషులను కఠినంగా శిక్షించాలి. అన్యమతస్థులకు తిరుమల తిరుపతి దేవస్థానం వ్యవహారాల్లో స్థానం లేకుండా చేయాలి. హిందూ దేవాలయాల్లో అన్యమతస్థుల జోక్యం, పెత్తనం లేకుండా చేయాలి. ఇప్పటికైనా ధర్మసంస్థలు ముందుకు రావాలి. రాజకీయ నేతలను తిరుమల బోర్డులో లేకుండా చేయాలి. జాతీయ స్థాయిలో హిందూధర్మ ప్రచారపరిషత్ ఏర్పడాలి. దేవాలయాల్లో ఇతరుల, రాజకీయాల పెత్తనం లేకుండా చేయాలి. అలాగే కల్తీ నెట్టి విషయంలో తక్షణమే చర్యలకు ఉపక్రమించాలి. ఇకపోతే కల్తీనెయ్యి ఉపయోగించారన్న విసయం బయటకు రాగానే గతంలో సిఎంగా పనిచేసిన జగన్, ఆయన హయాంలో టిటిడి ఛైర్మన్లుగా పనిచేసిన వారు రాజకీయ విమర్శలు చేయడం ఇంకా పాపం. వారి మనోభావాలు దెబ్బతినే వ్యవహారం కాదు కనుక దీనిని రాజకీయ కోణంలోనే చూశారు. చంద్రబాబు రాజకీయ ఎత్తుగడలు అని జగన్ వ్యాఖ్యానించడానికి మించిన పాపం మరోటి కాదు. నిజానికి ఈ వ్యవహార మంతా జగన్ కనుసన్నల్లోనే జరిగిందని భావించాలి. తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడారన్న విషయం బయటకు రావడంతో వైసీపీ అధ్యక్షులు జగన్ కించిత్ కూడా భయం లేదా బాధను వ్యక్తం చేయడం లేదు. ఇదేదో చంద్రబాబు వ్యవహారంగా కొట్టి పారేశారు. ఇలా జరిగిన విషయం తెలియగానే అందుకు కారకులైన వారిపై చర్య తీసుకోవాలని కోరుతారని అంతా భావించారు. కానీ చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ అంటూ చేసిన ప్రకటన ఈ దోషం నుంచి తప్పించుకునే చర్యలకు పరాకాష్టగా చూడాలి. వైకాపా పార్టీ శ్రేణులు జగన్ వైఖరిపై తమ అభిప్రాయాలను చెప్పాలి. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలోనే.. జగన్ తాబేదారులు అయిన అన్యమతస్థులు టిటిడి ఛైర్మన్లుగా ఉన్న సమయంలోనే ... తిరుపతి లడ్డూ నాణ్యత, రుచి తగ్గిందంటూ వరుస ఆరోపణలు వచ్చాయి. ప్రసాదం లడ్డూ నాణ్యతలో రాజీపడేది లేదంటూ అప్పటి ప్రభుత్వం వివరణ ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రసాదం తయారీలో రుచిని పెంచేది నాణ్యమైన నెయ్యి. ఆవునెయ్యి ఔషధ గుణాలు కలిగి ఉంటుంది. అందుకే వైద్యశాస్త్రంలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. ఆయుర్వేద వైద్యంలో దీనిని విరివిగా ఉపయోగిస్తారు. అలాంటి ఆవునెయ్యి రోజుకు వందల కిలోలు తిరుమల శ్రీవారి లడ్డూ తరయారీలో వినియోగానికి అవసరం. ఇలాంటి నెయ్యి విషయంలో, స్వామి వారికి నైవేద్యం విషయంలో ఇతర మతాల వారికి విశ్వాసం ఉండకపోవచ్చు. ఇప్పుడు అదే జరిగింది. గత ఐదేళ్లో తిరుమలలో ఇంకేం జరిగిందన్నది కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఇప్పుడు ఉంది. ఎందుకంటే శ్రీవారికి ఆవు నెయ్యి పేరుతో సరఫరా చేసిన నేతిలో కల్తీ జరిగిందంటూ ప్రస్తుతం ల్యాబ్ నివేదికలు బయటపడ్డాయి. దీంతో ఒక్కసారిగా దేశ వ్యాప్తంగా ఈ అంశం కలకలం రేపింది. కోట్లాది మంది భక్తుల విశ్వాసాలతో ముడిపడి ఉండటంతో ప్రతి ఒక్కరూ ఈ అంశంపై తీవ్రంగానే స్పందించారు. అయితే దీనిని ఖండించి, విచారణ కోరాల్సిన మాజీ ప్రభువులు మాత్రం భిన్నంగా స్పందించారు. ఇది ఎక్కడ తమకు చుట్టుకుం టుందో అని ముందే గ్రహించి, చంద్రబాబుతో ఉన్న రాజకీయ విభేదాలకు ముడిపెట్టారు. జగన్ కల్తీ నెయ్యి మరకలు తనకు అంటకుండా టీడీపీ కూటమి ప్రభుత్వానికి అంటించే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ అధికారంలోకి రాకముందే నెయ్యిలో కల్తీ జరిగిందంటూ ప్రచారం చేసే ప్రయత్నం చేసారు. ఒకవేళ అలా జరిగివుంటే ఆయన తన ఐదేళ్ల కాలంలోనే చంద్రబాబుపై ఎందుకు చర్యలు తీసుకోలేక పోయారన్నది
కూడా ముఖ్యం. అలాగే ఎప్పటి నుంచి కల్తీ జరిగినా విచారణ చేయాల్సిందే. ఒకవేళ చంద్రబాబు హయాంలోనే జరిగినా విచారణ జరగాల్సిందే. నిజానికి తిరుమలలో టిటిడి బోర్డు ఎప్పుడూ నెయ్యి నాణ్యత విషయంలో రాజీపడలేదు. వాస్తవానికి 2014-19 మధ్య కాలంలో అంటే చంద్రబాబు హయాంలో తిరుమలలో ప్రసాదం తయారీకి బ్రాండెండ్ నెయ్యిని ఉపయోగించేవారు. ప్రసాదం తయారీ కోసం నాణ్యత కలిగిన పదార్థాలను మాత్రమే వాడేవారు. నెయ్యి కొరత ఉన్నా తిరుమలలో అధికారులు ఎక్కడా రాజీపడలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెయ్యి నాణ్యత విషయంలో రాజీపడ్డారు. లడ్డూ నాణ్యత తగ్గుతోందన్న ఆరోపణలను పట్టించుకోలేదు. అలాగే ఇష్టం వచ్చినట్లుగా తిరుమల వ్యవహారాలను మార్చేశారు. అవసరమైన స్వచ్ఛమైన నెయ్యి మార్కెట్‌లో అందుబాటులో లేకపోయినా కల్తీ నెయ్యి వినియోగించారనే విషయం ఇప్పుడు స్పష్టమవుతోంది. తాజాగా ల్యాబ్ రిపోర్టులు నెయ్యిలో కల్తీ జరిగిందని స్పష్టం చేయడంతో వైసీపీ అసలు రంగు బయట పడింది. ఇది ప్రజల మనోభావాలతో ముడిపడి ఉన్న వ్యవహారం. అందుకే శ్రీవారి లడ్డూను జంతువుల కొవ్వుతో అపవిత్రం చేసిన వ్యవహారం జాతీయ స్థాయిలో గగ్గోలు రేపుతోంది. లడ్డూ తయారీకి గత ప్రభుత్వం వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసి నట్టు తేలడంతో వైసీపీ నిర్వాకంపై సర్వత్రా ఆగ్రహ జ్వాలలు ఎగసిపడుతున్నాయి. ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన లడ్డూను కలుషితం చేయడాన్ని కేంద ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. దీనిపై కేంద్ర స్థాయిలో విచారణ జరిపించేందుకు సిద్ధమైంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా శుక్రవారం సీఎం చంద్రబాబుకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హిందూ విశ్వాసాల పట్ల ఇది కుట్ర, ద్రోహం, క్షమించరాని నేరమంటూ కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, గిరిరాజ్ సింగ్, బండి సంజయ్, పలువురు ఎన్డీయే, బీజేపీ జాతీయ నేతలు తీవ్రంగా స్పందించారు. మరోవైపు, 'కలియుగ దైవానికి ఇంత అపచారామా' అంటూ కోట్లాదిమంది భక్తులు, ప్రభుత్వ నేతలు, వివిధ రంగాల ప్రముఖులు చలించి పోతున్నారు. దీనిపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని ఒకవైపు,కేంద్ర దర్యాప్తు సంస్థను రంగంలోకి దింపాలని మరోవైపు ఒత్తిడి పెరిగిపోతోంది. శ్రీవారినీ, భక్తులనూ కొల్లగొట్టిన జగన్‌ను, అప్పటి అదనపు ఈవో ధర్మారెడ్డిని శిక్షించాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, డీజీపీకి లేఖలు అందుతున్నాయి. తిరుమల పవిత్రతను కాపాడాలంటూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ రూపంలో పిటిషన్ దాఖలైంది. జగన్‌పైనా, కల్తీ నెయ్యిని సరఫరా చేసిన కాంట్రాక్ట్ సంస్థలపైనా జాతీయ భద్రతా చట్టం కింద చర్య తీసుకోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు, డీజీపీ ద్వారకా తిరుమలరావుకు లేఖ రాశారు. ఇది సనాతన ధర్మంపై కుట్ర, దాడిగా పరిగణించాలని అయోధ్య ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మొత్తంగా ఈ వ్యవహారంలో నిగ్గు తేలాలి. దోషులు ఎవరైనా వదిలి పెట్టరాదు.

## అమెరికా పర్యటనకు బయలుదేరిన భట్టి

### అంతర్జాతీయ మైనింగ్ ఎక్స్‌పోకు హాజరు

**హైదరాబాద్,సెప్టెంబర్21(అక్షరం న్యూస్):**
తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అధికారుల బృందం అమెరికా, జపాన్ దేశాల పర్యటనకు బయలుదేరి వెళ్లింది. మైనింగ్, గ్రీన్ పవర్ విభాగాలకు సంబంధించి ఆధునిక పద్ధతులు, లోతైన అధ్యయనంతోపాటు పెట్టుబడులను ఆహ్వానించడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అధికారుల బృందం ఈ రోజు హైదరాబాద్ నుంచి అమెరికాకు బయలుదేరింది. ఈనెల 21 నుంచి అక్టోబర్ 4 వరకు పర్యటన కొనసాగనుంది. మైనింగ్, గ్రీన్ పవర్ విభాగాలకు సంబంధించి ఇంటర్నేషనల్ ఎక్స్-పోతోపాటు, ప్రముఖ కంపెనీల ప్రధాన కార్యాలయాల సందర్శన, పెట్టుబడిదారులతో డిప్యూటీ సీఎం సమావేశం కానున్నారు. ఈనెల 24,25 తేదీల్లో అమెరికాలోని లాస్‌వేగాస్‌లో జరగనున్న అంతర్జాతీయ మైనింగ్ ఎక్స్‌పోలో పాల్గొంటారు. అక్కడ వివిధ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. ఈనెల 26న లాస్ ఏంజెల్స్‌కు చేరుకుంటారు. ఈనెల 27న ఎడ్ వార్డ్స్, సన్ బోర్న్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ విధానాన్ని పరిశీలిస్తారు. ఈనెల 28వ తేదీన పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులతో సమావేశమవుతారు. ఈ నెల 29న టోక్యోకి చేరుకుంటారు. ఈనెల 30న స్థానిక పెట్టుబడిదారులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తారు. అక్టోబర్ 1న పెట్టుబడిదారులతో వ్యక్తిగతంగా (వన్ టు వన్) సమావేశమవుతారు. యామాన్ని గ్రీన్ హైడ్రోజన్ ఎ÷-లాంటును సందర్శిస్తారు. అక్టోబర్ 2న తోషిబా, కవాసాకి, అక్టోబర్ 3న పానసోనిక్ ప్రధాన కార్యాలయాలను సందర్శిస్తారు, అక్టోబర్ 4న హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు. ఈ పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు ÷నాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ బలరాం నాయక్ తదితరులు వెళ్లారు.



## శ్రీవారి లడ్డూలో కల్తీతో మహాపచారం

**అమరావతి,సెప్టెంబర్21(అక్షరం న్యూస్)**
తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. కలియుగ ప్రత్యక్ష దైవం బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందేనన్నారు. అమృతతుల్యంగా.. పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం గత పాలకులు వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైంది. జంతు అవశేషాలతో మలినమైంది. విశృంఖల మనస్కులే ఇలాంటి పాపానికి ఒడిగట్టగలరు. లడ్డూ ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం నా మనసు కలత చెందింది. అపరాధ భావానికి గురైంది. ప్రజా క్షేమాన్ని కాంక్షించి పోరాటంలో ఉన్న నా దృష్టికి ఈ అంశం రాకపోవడం బాధించింది. కలియుగ ప్రత్యక్ష దైవమైన బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందే. అందులో భాగంగా నేను 'ప్రాయశ్చిత్త' దీక్ష చేయాలని సంకల్పించానని వెల్లడించారు. ఆదివారం గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీదశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపడతా. 11 రోజులపాటు దీక్ష కొనసాగించిన అనంతరం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటా. 'దేవదేవా... నీ పట్ల గత పాలకులు చేసిన పాపాలను ప్రక్షాళన చేసే శక్తిని ఇవ్వమని వేడుకుంటానని అన్నారు. భగవంతుడిపై విశ్వాసం, పాప భీతి లేనివారే ఇలాంటి అకృత్యాలకు ఒడిగడతారు. నా బాధేమిటంటే- తిరుమల తిరుపతి దేవస్థానం వ్యవస్థలో భాగమైన బోర్డు సభ్యులు, ఉద్యోగులు సైతం అక్కడి తప్పిదాలను కనిపెట్టలేకపోవడం. కనిపెట్టినా నోరు మెదపకపోవడం. నాటి రాక్షస పాలకులకు భయపడి మిన్నకుండిపోయారా అనిపిస్తోంది. వైకుంఠ ధామంగా భావించే తిరుమల పవిత్రతకు, వేదాచారాలకు, ధార్మిక విధులకు కళంకం తెచ్చే విధంగా పెడపోకడలకు పాల్పడిన గత పాలకుల తీరు హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరినీ బాధించింది. ఇక లడ్డూ ప్రసాదం తయారీలో జంతు అవశేషాలు ఉన్న నెయ్యిని వినియోగించారనే విషయం తీవ్ర క్షోభకు గురి చేసింది. ధర్మాన్ని పునరుద్ధరించుకొనే దిశగా అడుగులు వేసే తరుణం ఆసన్నమైంది. ధర్మో రక్షతి రక్షితః అని పవన్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి సీఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్,సెప్టెంబర్21(అక్షరం న్యూస్):**
తొలి, మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక
పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీని సీఎం రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. తన నివాసంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. 1969లో తన మంత్రి పదవిని సైతం వదులుకున్న త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సేవలను సీఎం గుర్తుచేసుకున్నారు. ఎమ్మెల్యేగా, శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయటంతో పాటు నిరంతరం బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి బాపూజీ తపించారన్నారు. కాగా, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఈ నెల 27న అధికారికంగా నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు.
-

## అమృత్ టెండర్లపై కెటిఆర్ దుష్ప్రచారం

**హైదరాబాద్,సెప్టెంబర్21(అక్షరం న్యూస్):**
భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రూ. 8,888 కోట్లకు టెండర్లు పిలిచినట్లు కేటీఆర్ నిరూపిస్తే నేను రాజీనామాకు సిద్ధం. నిరూపించలేకపోతే కేటీఆర్ రాజీనామా చేస్తారా? అని సవాల్ చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ. 8,888 కోట్ల టెండర్లు ఎవరు దక్కించుకున్నారో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. టెండర్లను గత ప్రభుత్వమే రూ. 3,616 కోట్ల చొప్పున 3 ప్యాకేజీలుగా పిలిచిందని వివరించారు. పోలింగ్ తేదీకి ఒక్కరోజు ముందే గత ప్రభుత్వం ఈ టెండర్లను కట్టబెట్టిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం
కేవలం రూ. 3,516 కోట్ల పనులకే టెండర్లు పిలిచింది. గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పేరు మీద రూ. 39వేల కోట్ల ప్రజాధనం లూటీ చేశారు. విమర్శనాత్మకంగా ఉండే విమర్శలు చేయాలని కేటీఆర్‌కు సూచిస్తున్నట్లు వెల్లడించారు. ఆధారాలతో కూడిన విమర్శలు చేయాలి. ఖమ్మంలో నాపై పోటీ చేసిన ఉపేందర్‌రెడ్డి అల్లుడు సృజన్‌రెడ్డి ఒకటి దక్కించుకున్నారు. టెండర్లు వేయొద్దని ఏ కంపెనీని కూడా ప్రభుత్వంలోని పెద్దలు బెదిరించలేదు. మేం పిలిచిన రీ టెండర్లలో గతంకంటే రూ. 54 కోట్లు తక్కువకే బిడ్లు వచ్చాయని మంత్రి పొంగులేటి వివరించారు. కేటీఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేస్తామన్నారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అమృత్ పథకంలో రూ. 8,888 కోట్లకు టెండర్లు పిలిచినట్లు కేటీఆర్ నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. ఒక వేళ కేటీఆర్ తన ఆరోపణలను నిరూపించకపోతే రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. తన సవాల్ ను కేటీఆర్ స్వీకరిస్తే సెప్టెంబర్ 22న ఉదయం ఎక్కడికైనా వస్తానన్నారు. స్పీకర్ ఫార్మాట్లో ఇద్దరం రాజీనామా చేద్దాం అంటూ కేటీఆర్ కు సవాల్ విసిరారు పొంగులేటి. టెండర్లను గత సర్కారే 3,616 కోట్ల చొప్పున 3 ప్యాకేజీలు పిలిచిందన్నారు పోలింగ్ తేదీకి ఒక్కరోజు ముందే టెండర్లను కట్టబెట్టిందన్నారు.

## 28న ఒకరోజు పర్యటనకు హైదరాబాద్‌కు రాష్ట్రపతి

**హైదరాబాద్,సెప్టెంబర్21(అక్షరం న్యూస్):**



ఈ నెల 28వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. ముర్ము తన ఒకరోజు పర్యటన సందర్భంగా నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతారని ఆమె తెలియజేశారు. అనంతరం సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను ప్రారంభిస్తారు. శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. అదేవిధంగా, విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా, రాష్ట్రపతి కాన్వాయ్ ఉపయోగించాల్సిన రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు, జిహెచ్‌ఎంసి అధికారులతో సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని అందుబాటులో ఉంచాలని, అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్‌ఎంసీ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అటవీ శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి సందర్శనకు వెళ్లే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, డీజీ ÷ర్ సర్వీసెస్ నాగిరెడ్డి, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పొలిటికల్ కార్యదర్శి రఘునందన్ రావు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, సీఎండీ టీఎస్‌పీడీసీఎల్ ముషారఫ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు

## కాంట్రాక్ట్ కార్మికులకు 5000 బోనస్ ప్రకటనతో సంతోషంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ రుద్రంపూర్/ 21 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**
సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గూడెల్లి యాకయ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది గతం ఎన్నడూ లేని విధంగా సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ కార్మికుల వ్యవస్థ ఏర్పడ్డప్పుడు నుండి కూడా ప్రకటించని లాభాల వాటాలలో కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించి వారికి కూడా ఎంతో కొంత ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం జరిగింది దానికి ప్రతి సింగరేణి కాంటాక్ట్ కార్మికునికి 5000 రూపాయలు చొప్పున దసరా పండుగకు ముందే ఇవ్వాలని 12 కోట్ల 50 లక్షలు రూపాయలు ఇస్తున్నందుకు కాంట్రాక్ట్ కార్మికులు సంతోషాన్ని వెల్లబుచ్చుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సింగరేణి సంస్థ సీ ఎం డీ బలరాం నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మడిపల్లి కరుణాకర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు ఎంతో కొంత లాభాల వాటాలలో ఇవ్వాలని ఎన్నోసార్లు వినతిపత్రం ఇచ్చామన్నారు 5000 రూపాయలు ప్రకటించడంపై సంతోషాన్ని వెళ్ళబుచ్చారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని సరియైన జీతాలు లేక నానా వస్తువులు పడుతున్నారని వారి ఇబ్బందులను గుర్తించి 22 జీవో అమలు చేసి తక్షణమే వారికి జీతాలు పెంచాలని వచ్చే దీపావళికి అడ్వాన్స్ కూడా ఇప్పించాలని ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేస్తూ సిఎండి బలరాం గారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమానికి వచ్చిన కాంట్రాక్ట్ కార్మికులకు జై సింగరేణి జై జై సింగరేణి అంటూ నినాదాలు చేస్తూ వారి యొక్క చిత్రపటాలకు పాలతో అభిషేకం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో అనిల్, పాషా, హనుమంతు, ప్రసాద్, చిట్టి బాబు, విజయ్, ఓదెలు ,ఇబ్రహీం, రవి, లతా, కనక, సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లాభాల్లో ఉద్యోగులకు 33 % శాతం బోనస్.

## ఐ.ఎన్.టి.యు.సి జనరల్ సెక్రెటరీ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ రజాక్.

ఖమ్మం జిల్లా/ సత్తుపల్లి /21 సెప్టెంబర్/ అక్షరం న్యూస్: సింగరేణి కొత్తగూడెం ఏరియా జె.వి.ఆర్ ఓసి గనిపై ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు.కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అధ్యక్షతన జే.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ తాగరజన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా త్యాగరాజన్ , రజాక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సహాయ సహకారంతో ఉద్యోగులకు గత ఆర్థిక సంవత్సరం 2023 - 24 రూ.2,412 కోట్ల లాభం. ఉద్యోగులకు లాభాల వాటా 33 శాతం 796 కోట్ల రూపాయలు పంపిణీ చేయుటకు మరియు గతంలో ఎన్నడూ లేని విధంగా సంస్థలో పనిచేసే ఒప్పంద కార్మికులకు 5 వేలు రూపాయలు బోనస్ ఇచ్చుటకు అంగీకరించిన రాష్ట్ర ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డికి , రాష్ట్ర మంత్రివర్యులకు కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులకు , సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు కొత్తగూడెం ఏరియా ఉద్యోగుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి ఉద్యోగులకు దసరా కానుకగా లాభాల వాటా ఇప్పించుటకు ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ కృషి చేసింది అని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా బొగ్గు ఉత్పత్తి చేసేటువంటి సత్తుపల్లి జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో నూతన డంపర్లు , షవల్స్ , మోటార్ గ్రేడర్లు , డోజర్లు ఇతర హెచ్.ఇ.ఎం.ఎం మిషనరీ కొనుగోలు చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేదిశగా ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ పని చేస్తుందని తెలియజేశారు. సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో త్వరలో యాజమాన్యంతో మాట్లాడి ఉద్యోగుల సొంత ఇంటి కల నెరవేరుస్తామని , నూతన బొగ్గు గనుల ఏర్పాటు , కార్మికునికి సంబంధించిన పెరిక్స్ పై విధించే ఇన్కమ్ టాక్స్ రద్దు చేయిస్తామని , ఎన్ -1 రద్దు చేపిస్తామని తెలియజేశారు.ఉద్యోగుల సంక్షేమం మరియు ఆర్థిక ప్రయోజనాల విషయంలో ఎల్లప్పుడూ ఐ.ఎన్.టి.యు.సీ యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర కమిటీ నాయకులు ఆల్బర్ట్ , సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి నాయకులు బట్టి విక్రమార్క తీగల క్రాంతికుమార్ , చెన్నకేశవరావు , నాగ ప్రకాష్ , బాలాజీ ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి , నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ , జె. వి.ఆర్ - సి.హెచ.పి , సీతారామరాజు , మురళి , రత్నాకర్ , వెంకట్ రెడ్డి, కోటి , ఐవి రెడ్డి , సురేష్ , బాలకృష్ణ , రామచందర్ , ప్రసన్న , లింగమూర్తి , దావూద్ , పొట్టి కిరణ్ , రఘువీర్ , రాము , రఫీ , శ్రీనివాసరావు , చాంద్ , రవి బాబు , మున్వర్ ఖాన్ , బాలకృష్ణ , నాగేశ్వరరావు , తిరుమల రావు , శ్రీధర్ , సుదర్శన్ , రషీద్ , నరసింహులు , సతీష్ , సూర్యనారాయణ , రవికుమార్ , శంకర్ , అంబ్రోస్ , సత్యనారాయణ , చంద్రశేఖర్, రామచందర్,హరి కుమార్ , హైదర్ అలీ , రమేష్ , పాషా ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం లాభాల వాటా ప్రకటించినందుకు ఐఎన్టియుసి నాయకుల సంబరాలు





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 21 అక్షరం న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వము లాభాల వాటా ప్రకటించినందుకు ఆర్జి-3 డివిజన్ ఐ ఎన్ టి వి సి నాయకులు శనివారం ఓసిపి టు బిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఫిట్ సెక్రటరీ మాట్లాడుతూ కార్మికులకు లాభాల వాటా 33 శాతం చెల్లించేందుకు యాజమాన్యాన్ని ఒప్పించిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్, జనక్ ప్రసాద్ , కార్మికుల సమిష్టి కృషి మరియు ప్రభుత్వ సహకారంతో సింగరేణి2023-24 సంవత్సరానికి70.2 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించినందుకు,37.500 కోట్ల టర్నోవర్ తో 20038 కోట్ల నికర లాభాలు సాధించింది మునుపెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రజా పాలనలో 33 శాతం అంటే 796 కోట్లు కార్మికులకు చెల్లించనుంది సగటున్న ఒక్క కార్మికునికి 1,90,000 చొప్పున రానున్నాయి అంతేకాకుండా,మునుపెన్నడూ లేని విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు ఒకరికి 5000 చొప్పున రానున్నాయి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు దీనికి సహకరించిన ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి,కి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి ఐటి మినిస్టర్ శ్రీధర్ బాబు కి, సెక్రటరీ జనరల్ ఐఎన్టియుసి, జనక్ ప్రసాద్ సార్ కి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, నరసింహారెడ్డి కి, సెంట్రల్ నాయకులు ధర్మపురి కి, మరియు ముఖ్య అర్జీ త్రీ వైస్ ప్రెసిడెంట్ కోటా రవీందర్ రెడ్డి కి, నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంచినారు, ఈ కార్యక్రమంలో, పిట్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు,మంగయ్య, గిరవేణి కొమురయ్య, ఉయ్యాల కుమారస్వామి,సమ్మిరెడ్డి, మందల రమేష్, బండ సమ్మయ్య, యాకూబ్, అబ్దుల్ కాసిం, సత్తన్న, బుద్దె సదానందం, కిష్టయ్య, శ్రీనివాస్, మహిళా సోదరీమణుని రంజాబీ, మరియు పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు

## పెద్దపల్లి మార్కెట్ చైర్మన్గా ఈర్ల స్వరూప నియామకం



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 21 అక్షరం న్యూస్**
పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ఈర్ల స్వరూపను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది మార్కెట్ డైరెక్టర్లుగా కూర మల్లారెడ్డి కొమ్ము కరుణాకర్ సోమ చంద్రయ్య మాడగొని శ్రీనివాస్ కొలిపాక కనకయ్య వేగోళపు పెద్ద రాజేశం పిట్టల కొమురయ్య ఎండి.గౌస్ మియా గోపతి సదానందం కొల్లూరి రామచంద్రం తిప్పారపు ప్రభాకర్ సరోత్తమ్ రెడ్డి ఎడ్ల మహేందర్ లను నియమించారు తమ నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుకు చైర్పర్సన్ స్వరూపతో పాటు పాలకమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు

## పిఎసి చైర్మన్ గాంధీ కి అభినందనల వెల్లువ.

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 21 అక్షరం న్యూస్ ప్రతినిధి**
శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజా పద్దుల కమిటీ (పిఎసి) చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్, రవీందర్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, శోభన్, కాశినాథ్ యాదవ్, ఇబ్రహీం, అనిల్ తదితరులు పాల్గొన్నారు



## బిజెపితోనే దేశం అభివృద్ధి

**-ప్రధాని నరేంద్ర మోడీ పాలన చూసి బిజెపిలో చేరండి**
**-బిజెపి సభ్యత్వ జిల్లా అధ్యక్షులు కె వెంకటరమణ**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 21 అక్షరం న్యూస్**
బిజెపి ప్రభుత్వం తోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని నరేంద్ర మోడీ పాలను చూసి బిజెపిలో చేరండి అని బిజెపి జిల్లా సభ్యత్వం అధ్యక్షులు కాంతం వెంకటరమణ అన్నారు. శనివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని బిజెపి కార్యాలయంలో ఆయన సభ్యత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామి దేశంగా చేయాలని అన్ని దేశాలతో సంబంధాలు ఏర్పరచుకొని భారతదేశం అవసరాలు కూడా మీకు ఉంటాయని అన్ని దేశాలు కూడా భారత్ వైపు చూసే విధంగా కష్టపడుతున్నారు దేశంలోనే అవినీతి లేని ప్రధాని తన క్యాబినెట్లో మంత్రులను కూడా అవినీతి లేకుండా చూసుకుంటూ దేశ భవిష్యత్తు కోసం బిజెపి పార్టీలో సభ్యత్వం అందరూ తీసుకోవాలని ప్రజలందరూ కూడా నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలాగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు. రామగిరి మండలంలో 47 బూతులలో ప్రతి బూతుకు 200 మందిని సభ్యత్వం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల బూతు అధ్యక్షులు అన్ని గ్రామాల కార్యకర్తలు శక్తి కేంద్ర ఇన్చార్యులు మంథని నియోజకవర్గ సభ్యత్వ సహాయ ఇన్చార్జి మత్స్యగిరి రాము, రామగిరి మండల అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్, సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు తీగల శ్రీధర్, పిడుగు రాజు, వరలక్ష్మి శివ పొన్నం, శివ, మహేష్, సందీప్ మోహన్ దొంతుల సురేష్ కమలాకర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నూతన కార్యవర్గం.



**సుల్తానా బాద్,(పెద్దపల్లి జిల్లా), సెప్టెంబర్ 21, అక్షరం న్యూస్.**
మండల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నూతన కార్యవర్గాన్ని శనివారం రోజు ఎన్నుకున్నారు. పట్టణం లోని ఎం.పీ.డీ.ఓ.కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులుగా కుడుదుల కుమారస్వామి,ఉపాధ్యక్షులు గా కోడూరి శారద,జనరల్ సెక్రటరీ గా నల్లగొండ రమేష్,కోశాధికారిగా శీలం లక్ష్మణ్, లతోపాటు కార్యవర్గ సభ్యులను మండల ఫీల్డ్ అసిస్టెంట్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ అధ్యక్షులు వేల్పుల మల్లయ్య, సుల్తానాబాద్ ఎం.పి.డి.ఓ. దివ్యదర్శన్ రావు, ఏ.పీ. ఓ మల్లీశ్వరి, జె ఈ రాజకుమార్, నారాయణపూర్ మాజీ ఎం.పి.టి.సి. మండల రమేష్ లు శుభాకాంక్షలు తెలిపారు.

## పిఎసి చైర్మన్ గా పదవి భాద్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 21 అక్షరం న్యూస్ ప్రతినిధి**
పిఎసి చైర్మన్ గా పదవి భాద్యతలు స్వీకరించిన అరికెపూడి గాంధీఅభినందనలు తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. నూతన పిఎసి కమిటీ చైర్మన్ గా శాసనసభ కమిటీ ఆవరణంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షములో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సభాపతి కార్యాలయంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ గాంధీని ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సామ్యుల్ కార్తీక్, యువజన, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్జికె కాలనీ గణపతి లడ్డును దీపా, ఎల్లేష్ దంపతుల కైవసం



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 21 అక్షరం న్యూస్ ప్రతినిధి**
శేరిలింగంపల్లి పాపిరెడ్డి కాలనీ రాజీవ్ గృహకల్ప లోని ఆర్ జి కె యూత్ అసోసియేషన్, జె ఎస్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి లడ్డును వేలం పాట 13వ రోజు శుక్రవారం నాడు నిర్వహించారు. 3లక్ష 15 వెయ్యి రూపాయలకు దీప, ఎల్లేష్ దంపతుల కైవసం చేసుకున్నారు. ఈ వేలం పాటను స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ప్రారంభించి మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్, గుర్రపు రవీందర్, చందానగర్ సీనియర్ లీడర్ రఘునాథరెడ్డి చేతుల మీదుగా లడ్డును అందించారు.గణేషుడి నవరాత్రి ఉత్సవాలలోభాగంగా13రోజులు భక్తి శ్రద్ధలతో భజనలతో నిత్యాన్నదానాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా పూజలందుకొన్న మహిమగల్గిన రాజీవ్ గృహకల్ప గణనాథుడి లడ్డు దీప ఎల్లేష్ దంపతులు కైవాసం చేసుకున్నారు. ఆ లంబోదరుడి లడ్డు తమకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. వేలం పాటలో లడ్డు కైవసం చేసుకోవడానికి పలువురు పోటీ పడినప్పటికీ చివరకు దీప ఎల్లేష్ దంపతుల కే ఆ ప్రతిష్టాత్మకమైన గణేషుడి మహాప్రసాదమైన లడ్డును తగ్గించుకోవడం చాలా ఆనందంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్, గుర్రపు రవీందర్, ఆర్ జి కె యూత్ అసోసియేషన్ సభ్యులు, జే ఎస్ ఆర్ యువసేన అసోసియేషన్ సభ్యుల తో పాటు కాలనీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## శ్రీవాణి కళాశాల లో న్యాయ విజ్ఞాన సదస్సు.




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), సెప్టెంబరు 21, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ పట్టణం లోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాలలో సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ డి గణేష్ హాజరయ్యారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ, ఏదైనా సమస్య వచ్చినప్పుడు వారి దగ్గరలో గల లీగల్ సర్వీసెస్ సెల్ సంప్రదించడం కానీ లేదా ఒక లెటర్ రాయగలిగితే న్యాయ సహాయం దొరుకుతుందని తెలిపారు. మహిళలకు సమాజంలోని వ్యక్తుల వల్ల ఏదైనా ఇబ్బంది కలిగినప్పుడు తప్పకుండా న్యాయ సహాయం తీసుకోవాలని,సూచించారు.
విద్యార్థులు పాజిటివ్ దృక్పథంలో ఆలోచించి, మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. అనంతరం మెజిస్ట్రేట్ డి గణేష్, కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, మహిళా అధ్యాపకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రమేష్ ,ఎ.జీ.పి.ఆవుల లక్ష్మీరాజం, లోక్ అదాలత్ సభ్యులు పబ్బతి లక్ష్మి కాంతరెడ్డి, ఆలూరి శ్రీనివాసరావు, జోగుల రమేష్, న్యాయవాదులు బాలకిషన్ ప్రసాద్ పుట్నాల రవీందర్, సర్వోత్తమ్ రెడ్డి, అవునూరి సత్యనారాయణ, నేరెళ్ల శంకరయ్య, బోయినీ భూమయ్య, దూడం ఆంజనేయులు, దాసరి సత్యనారాయణ, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక ప్రిన్సిపల్స్ బండారి కమలాకర్ బాలసాని శ్రీనివాస్ అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరుల పాల్గొన్నారు.

## హిందీ భాషా దినోత్సవం విద్యార్థులకు బహుమతులు

**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 21 (అక్షరం న్యూస్)**
పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. హనుమంతు అధ్యక్షతన జీగురు రవీందర్ ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వివిధ భాషలు మాట్లాడే భారతదేశంలో అందరినీ ఒక్క తాటిపైకి తీసుకువచ్చే భాష హిందీ అని, హిందీ భాష నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ,హిందీ భాష భారతీయులందరినీ కలిపే భాష అని చెప్పారు. హిందీ భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. బహుమతులు పొందిన విద్యార్థులు సూర్యచరణ్, హారిక, సాత్విక్, సంధ్య, శివ, విష్ణుతేజ్, పున్నం చందు, రామ్ చరణ్. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రమేష్, లక్ష్మీ ప్రసూన, రఫత్ సుల్తానా, శ్రీకర్, రాజు, మంజుల,మాల శ్రీ పాల్గొన్నారు.



# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సుదీర్ఘ పోరాట ఫలితమే లాభాల వాటా ప్రకటన

**సింగరేణి లాభాలతో కాంట్రాక్టు కార్మికుల శ్రమతో పోల్చితే రూ 5 వేలు చాలా తక్కువ.**

**షరతులు లేకుండా అన్ని విభాగాలలో ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి రూ 5000 చెల్లించాలి.**











**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 21 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**
సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు సుదీర్ఘకాలంగా చేస్తున్న పోరాటాల ఫలితంగానే సింగరేణి సాధించిన లాభాలలో లాభాల వాటాగా కాంట్రాక్టు కార్మికుల కు 5000 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని ,బోనస్ ప్రకటనను సిఐటియు స్వాగతిస్తుందన్నారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీ నివాస్, బి. మధులు అన్నారు. సింగరేణి సాధించిన లాభాలతో, ఉత్పత్తి,ఉత్పత్తేర పనులలో కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనితో మరియు పర్మినెంట్ కార్మికులకు ప్రకటించిన దానితో పోల్చుకున్నప్పుడు కాంట్రాక్టు కార్మికులకు బోనస్ 5000 రూపాయలు చాలా తక్కువ అని అన్నారు. కనీసం 25000 లేదా బోనస్ చట్టం ప్రకారం 20 శాతం అయినా ప్రకటించి వుంటే బావుండేదని వారు. అన్నారు. అయితె దీని ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు ఒక హక్కును సాధించుకోగలిగారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల బోనస్ రూ 5000 కైనా సింగరేణి యాజమాన్యం అటెండెన్స్(మస్టర్లతో) తో సహా ఎటువంటి షరతులు పెట్టకుండా సింగరేణిలోని సివిక్ , సివిల్, ఎస్ %డ% పిసి, బెల్ట్ క్లీనింగ్, హౌస్ కీపింగ్, సెల్ పీకింగ్, వర్క్ షాప్స్, ఎక్స్ ప్లోరేషన్, స్టోర్స్ అండర్ గ్రౌండ్, ఓ. సిలు , ఓబీలు , ఫారెస్ట్ ,నర్సరీలు కన్వేయన్స్ డ్రైవర్స్, రైల్వే సైడింగ్, హాస్పిటల్స్, కార్యాలయాలు, కోల్ ట్రాన్స్ పోర్ట్ తో సహా తదితర అన్ని విభాగాలలో పనిచేస్తున్న ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి , ఉప ముఖ్యమంత్రి గారు ప్రకటించిన విదంగా 25000 మంది కాంట్రాక్టు కార్మికులకు రూ 5 వేల రూపాయల బోనస్ చెల్లించాలని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నది. కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటాను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి సింగరేణి సి. %డ% ఎం.డి మరియు డైరెక్టర్లకు ఇతర అధికారులకు సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులకు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ దన్యవాదాలు తెలియజేస్తున్నది. లాభాల బోనస్ ను ప్రకటించిన విధంగానే కాంట్రాక్ట్ కార్మికుల ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న వేతనాలను పెంచాలని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

## వర్మి కంపోస్టు ఆరోగ్యకరమైన మొక్కల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది శ్యామ్ సుందర్



**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 21(అక్షరం న్యూస్)**
శనివారంఓదెల మండలంలోని మడక గ్రామ పంచాయతీలో సిగ్రేషన్ షెడ్ లో ఎరువుల తయారీ విధానం గురించి వర్మి కంపోస్టు తయారీ నిపుణులు శ్యామ్ సుందర్ శిక్షణ కారిక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డివిజన్ డి యల్ పి వో వేణుగోపాల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో నిధులు ఖర్చు చేసి ప్రతి గ్రామానికి చెగ్రేషన్ షెడ్డు నిర్మాణం చేయడం జరిగిందని అదేవిధంగా దానికి తగ్గట్టుగా గ్రామాలు చెత్తను సేకరించడం కోసం వాహనాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని సిగ్రేషన్ చేసి వర్మి కంపోస్టు తయారు చేస్తే దానిద్వారా ఎలాంటి ఫలితాలు పొందవచ్చు చెప్పనక్కర్లేదని అన్నారు వర్మి కంపోస్ట్ మొక్కలకు ముఖ్యమైన పోషకాలు యొక్క సహజ మూలం వర్మి కంపోస్టు మట్టి సచింద్రత పారుదల మరియు గాలిని మెరుగుపరిచే సేక్రియేషన్ ప్రోత్సహించడం ద్వారా ఇది నేల నిర్మాణాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది స్పాంజి మాదిరిగానే పురుగుల ఎరువులోని కేంద్రీయ పదార్థం నెలలును తేమను టట్టుకోవడంతో సహాయపడతాయి అదే సమయంలో నీరు మరియు ప్రవాహాన్ని తగ్గిస్తుంది వర్మి కంపోస్ట్ ఆమ్లతను తగ్గించి మట్టిలో పెంచుతుంది పురుగుల ఎరువులో కనిపించే సహాయక సూక్ష్మజీవులు ఫంగస్ సూక్ష్మజీవులు మరియు యాక్టీ నో మై సెట్స్ నెలలోని ప్రమాదకరమైన వ్యాధులను అదుపు చేయడం లో సహాయపడతాయి ఇది సేంద్రియ పదార్థాలు నిర్వహించడానికి ఒక స్థిరమైన విధానం ప్రదేశాల్లో డప్పు చేయబడిన కేంద్రీయ వ్యర్థాల పరిణామాన్ని తగ్గిస్తూ ఇది ఒక గ్రీన్ హౌస్ వైఫ్ విడుదల చేస్తూ మరియు పర్యావరణంలో కాలుష్యాన్ని తగ్గిస్తుంది అని అన్నారు పురుగుల ఎరువును ఉపయోగించడం వల్ల వ్యవసాయ దిగుబడి పెరగడంతో పాటు పంటల పోషక విలువలు పెరుగుతాయి ఖరీదైన రసాయన ఎరువులతో పోలిస్తే ఇది తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడినిచ్చే సేంద్రియ ఎరువును తయారు చేసుకుని ఆరోగ్యవంతమైన పంటలను పండించుకునే అవకాశం చాలా ఉందని అందరూ దీనిపై ప్రత్యేకమైనటువంటి శ్రద్ధతో తయారు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎండి షబీర్ ఈజీఎస్ అధికారులు అన్ని గ్రామాల పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు

# సింగరేణి లాభాల్లో ఉద్యోగులకు 33 % శాతం బోనస్.

## ఐ.ఎన్.టి.యు.సి జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్

**ఖమ్మం జిల్లా/ సత్తుపల్లి /21 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:**
సింగరేణి కొత్తగూడెం ఏరియా జె.వి.ఆర్ ఓసి గనిపై ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు.కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అధ్యక్షతన జే.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ తాగరజన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా త్యాగరాజన్ , రజాక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సహాయ సహకారంతో ఉద్యోగులకు గత ఆర్థిక సంవత్సరం 2023 – 24 రూ.2,412 కోట్ల లాభం. ఉద్యోగులకు లాభాల వాటా 33 శాతం 796 కోట్ల రూపాయలు పంపిణీ చేయుటకు మరియు గతంలో ఎన్నడూ లేని విధంగా సంస్థలో పనిచేసే ఒప్పంద కార్మికులకు 5 వేలు రూపాయలు బోనస్ ఇచ్చుటకు అంగీకరించిన రాష్ట్ర ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డికి , రాష్ట్ర మంత్రివర్యులకు కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులకు , సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు కొత్తగూడెం ఏరియా ఉద్యోగుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి ఉద్యోగులకు దసరా కానుకగా లాభాల వాటా ఇప్పించుటకు ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ కృషి చేసింది అని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా బొగ్గు ఉత్పత్తి చేసేటువంటి సత్తుపల్లి జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో నూతన డంపర్లు , షవల్స్ , మోటార్ గ్రేడర్లు , డోజర్లు ఇతర హెచ్.ఇ.ఎం.ఎం మిషనరీ కొనుగోలు చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేదిశగా ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ పని చేస్తుందని తెలియజేశారు. సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో త్వరలో యాజమాన్యంతో మాట్లాడి ఉద్యోగుల సొంత ఇంటి కల నెరవేరుస్తామని , నూతన బొగ్గు గనుల ఏర్పాటు , కార్మికునికి సంబంధించిన పెరిక్స్ పై విధించే ఇన్కమ్ టాక్స్ రద్దు చేయిస్తామని , ఎన్ –1 రద్దు చేపిస్తామని తెలియజేశారు.ఉద్యోగుల సంక్షేమం మరియు ఆర్థిక ప్రయోజనాల విషయంలో ఎల్లప్పుడూ ఐ.ఎన్.టి.యు.సీ యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర కమిటీ నాయకులు ఆల్బర్ట్ , సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి నాయకులు బట్టి విక్రమార్క తీగల క్రాంతికుమార్ , చెన్నకేశవరావు , నాగ ప్రకాష్ , బాలాజీ ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి , నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ , జె. వి.ఆర్ – సి.హెచ్.పి , సీతారామరాజు , మురళి , రత్నాకర్ , వెంకట్ రెడ్డి, కోటి , ఐవి రెడ్డి , సురేష్ , బాలకృష్ణ , రామచందర్ , ప్రసన్న , లింగమూర్తి , దావూద్ , పొట్టి కిరణ్ , రఘువీర్ , రాము , రఫీ , శ్రీనివాసరావు , చాంద్ , రవి బాబు , మున్వర్ ఖాన్ , బాలకృష్ణ , నాగేశ్వరరావు , తిరుమల రావు , శ్రీధర్ , సుదర్శన్ , రషీద్ , నరసింహులు , సతీష్ , సూర్యనారాయణ , రవికుమార్ , శంకర్ , అంబ్రోస్ , సత్యనారాయణ , చంద్రశేఖర్, రామచందర్,హరి కుమార్ , హైదర్ అలీ , రమేష్ , పాషా ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



## మా యువ నాయకుడు ఏనుగు రవీందర్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదు

**–కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి బీ.ఆర్.ఎస్ నాయకుడు ఏనుగు రవీందర్ రెడ్డి పై చేసిన విమర్శలకు బీఆర్.ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం యువజన విభాగం ఉపాధ్యక్షులు భక్తు విజయ్ కుమార్ ప్రతి విమర్శ**

**–దీనితో ఒక్కసారిగా చొప్పదండి మండలం లో విమర్శలు, ప్రతి విమర్శల తో వేడెక్కిన చొప్పదండి మండలం లో రాజకీయము**

**చొప్పదండి/ కరీంనగర్, సెప్టెంబర్ 21 (అక్షరం న్యూస్ )**
గత మూడు రోజుల నుంచి చొప్పదండి మండలం లో జరుగుతున్న రాజకీయ విమర్శలు శనివారం రోజున ఒక్కసారిగా వేడెక్కాయి. అసలు ఈయొక్క విమర్శల పూర్వ పరాల లోకి వెళితే గత పది రోజుల నుంచి తెలంగాణా లో కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీ ల మధ్య జరుగుతున్న మాటల యుద్ధం చొప్పదండి మండలం కి కూడా పాకింది. శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ – హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ల మధ్య జరిగిన విమర్శలలో పాడి కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ని, కాంగ్రెస్ పార్టీ ని విమర్శించాడన్న కారణం తో సీఎం రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాడి కౌశిక్ రెడ్డి పై, బీఆర్. ఎస్ పార్టీ పై పలు విమర్శలు చేశాడు. చొప్పదండి ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ పై, పాడి కౌశిక్ రెడ్డి పై చేసిన విమర్శల కు కౌంటర్ గా బీఆర్.ఎస్ పార్టీ కి మద్దతుగా కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, చొప్పదండి మండలము కి చెందిన బీఆర్.ఎస్ పార్టీ నాయకుడు ఏనుగు రవీందర్ రెడ్డి చొప్పదండి ఎమ్మెల్యే పై పలు విమర్శలు చేశాడు. అయితే రవీందర్ రెడ్డి చేసిన విమర్శలుతో చొప్పదండి ఎమ్మెల్యే కి, కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ చొప్పదండి పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి రవీందర్ రెడ్డి పై విమర్శలు చేసి, తమ ఎమ్మెల్యే ని ఏమైనా విమర్శిస్తే ఊరుకునేది లేదని రవీందర్ రెడ్డి పై విమర్శలు చేసాడు. ఇదే విషయం శనివారం రోజున పలు పత్రికల్లో వచ్చింది. అలాగే శనివారం రోజున కొన్ని పత్రికల్లో బ్రేకింగ్ న్యూస్ గా కూడా వచ్చింది.అయితే బీఆర్. ఎస్ నాయకుడు రవీందర్ రెడ్డి పై చొప్పదండి పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి చేసిన విమర్శలకు కౌంటర్ గా, తమ నాయకుడు రవీందర్ రెడ్డికి మద్దతుగా బీఆర్.ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం యువజన విభాగం ఉపాధ్యక్షులు భక్తు విజయ్ కుమార్ చొప్పదండి మండల కేంద్రం లో మాట్లాడుతూ గతంలో ఎంపీటీసీ గా ఓడిపోయి,మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా కూడా ఓడిపోయిన ముద్దం తిరుపతి, నువ్వు మా ఏనుగు రవీందర్ రెడ్డి ని విమర్శిస్తున్నావ, ముద్దం తిరుపతి వాపును చూసి బలుపు అనుకుంటున్నావు నువ్వు. తెలంగాణా ఉద్యమంలో కొట్లాడిన వ్యక్తి, జైల్ కి వెళ్ళిన వ్యక్తి,పోలీస్ ల లాఠీ దెబ్బలు తిన్న వ్యక్తి మా రవీందర్ రెడ్డి అని విజయ్ అన్నారు. మా యువ నాయకుడు, ఏ ఆపద వున్నా కార్యకర్తలను ఆదుకునే మా రవీందర్ రెడ్డి ని మళ్ళీ విమర్శ చేస్తే చూస్తూ ఊరుకోము, మీ కాంగ్రెస్ పార్టీ లోనే చొప్పదండి మండలం లో పార్లమెంట్ ఎన్నికల ముందు అంతర్గత కలహాలు జరిగాయి, అటువంటిది నువ్వు మా నాయకులను, మా పార్టీ ని విమర్శిస్తున్నావా అని భక్తు విజయ్ కుమార్ విమర్శించారు.

# ఐద్వా 3వ మహాసభలో జిల్లా మహాసభలో అధ్యక్షురాలిగా డి సీతామాలక్ష్మీ, కార్యదర్శిగా ఎం జ్యోతి ఎన్నిక

**41 మందితో నూతన కమిటీ ఎన్నిక**

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి .**

**మల్లు లక్ష్మీ, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి ,పలు అంశాలపై తీర్మానాలు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 21 సెప్టెంబర్ /అక్షరం న్యూస్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలో నూతన కమిటీ ఎన్నికైంది. భద్రాచలంలో నిర్వహించిన ఐద్వా జిల్లా 3వ మహాసభలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా మహాసభ అనంతరం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మంచికంటి భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో 41 మందితో జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షురాలిగా డి సీతామహాలక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా మందలపు జ్యోతి , 12 మందితో కార్యదర్శివర్గం, 41 మందితో కార్యవర్గం ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ తెలిపారు. ఆమె మాట్లాడుతూ మహిళల హక్కుల పరిరక్షణ, బాలికల విద్యకు విఘాతం కలిగించే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అధిక ధరలను అరికట్టాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ఠం చేయాలన్నారు. మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని, మద్యం, మత్తు మందులను నియంత్రించాలని, ప్రజాస్వామ్య హక్కులపై దాడి, నిర్బంధాలు ఆపాలని పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. మహిళల సమస్యలు పరిష్కరించేలా మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వాలు కార్యాచరణ ఉండాలని ఐద్వా డిమాండ్ చేస్తుందన్నారు. మహిళా సంక్షేమానికి, ఉపాధి కల్పనకు బడ్జెట్లో మూడో వంతు కేటాయించాలనే తీర్మానాన్ని చేసారు, విస్తారమైన శక్తిగా ఉన్న పొదుపు మహిళలకు ప్రభుత్వ సహకారం పెరగాలని తీర్మానించారు. పురుషులతోపాటు ఉపాధి, సమాన వేతనం కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. మద్యనిషేధ వాగ్దానానికి కట్టుబడి ఉండాలని, రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళల నాయకత్వంలో అభివృద్ధి సాధించాలనే జి20 పిలుపును అమలు చేసేందుకు సమూల మార్పులు అవసరమని, దీనికి రాజకీయ పార్టీలు ముందుకు రావాలని కోరారు. మహిళల దుస్థితి మారాలని, సాధికారత రావాలని తెలిపారు. మహిళా సమస్యలను ఆయా పార్టీలు తమ ప్రణాళికలో చేర్చాలని, వాటిపై ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ తీర్మానాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మీ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల ఉపాధి దారుణంగా పడిపోయిందని విమర్శించారు. 2018–19లో మహిళలు ఉపాధిలో 21.9 శాతం మంది ఉంటే 2022–23లో 15.9 శాతానికి పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. 90 శాతం మంది మహిళల అసంఘటిత రంగంలో ఉంటూ హీనమైన వేతనంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వాణి,ఇందిరా,శ్రీ లక్ష్మీ, ఎస్ లక్ష్మీ, గంగ, సరోజినీ,సంధ్య,జయ,లీలావతి, అమల తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేస్తాం సాగర్ రెడ్డి

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 21(అక్షరం న్యూస్)**
ఓదెల మండల కేంద్రంలో గల చీకటి తోట ఆంజనేయస్వామి ఆలయానికి భక్తుల నీటి సౌకర్యం కోసం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సొంత ఖర్చులతో బోర్వెల్ మంజూరు చేయించడం జరిగింది దానికి శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి బోర్వెల్లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి దాత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతది అదే విధంగా ఈ బోర్వెల్ ను మంజూరు చేసినందుకు మా గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్యే విజయ రమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు ఈ ఆలయాన్ని ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ అల్లం సతీష్ గోపతి సదానందం గడిగొప్పుల సంతోష్ మినుగు సంతోష్ నాగపురి రవి పచ్చిమట్ల శ్రీనివాస్ నరసింగం తోపాటు పలువురు పాల్గొన్నారు



## ప్రజల విశ్వాసానికి తూట్లు

### తిరుమల లడ్డూ కల్తీపై కిషన్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్21: కలియుగ ప్రత్యక్ష దైవం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కొంగు బంగారం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న సమాచారం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. ఈమేరకు కిషన్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఏటా కోట్లాది మంది దర్శించుకునే తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం అనేది ప్రజల విశ్వాసానికి తూట్లు పొడవడమేనని అన్నారు. హిందువులు ముఖ్యంగా శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆరోపించారు. ఇది క్షమార్హం ఎంత మాత్రం కాదని చెప్పారు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బతీసిన నేరస్థులకు తగిన శిక్ష పడాలని హెచ్చరించారు. ఈ దిశగా పోలీసు యంత్రాంగం, దర్యాప్తు సంస్థలు ముందుకు వెళ్తున్నాయని ఆశిస్తున్నానని అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవిదేశాల నుంచి నిత్యం లక్షలాది భక్తులు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. పరమ పవిత్రమైన, ఎంతో ప్రశస్తమైన లడ్డూ ప్రసాదాన్ని సేవిస్తారని అన్నారు. అప్పుడే తమ దైవ దర్శనం పూర్తయిందని భక్తులు భావిస్తారని అన్నారు. ఇంత పవిత్రంగా భావించే ఈ లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వులను, చేపనూనెలను వినియోగించడం క్షమించరాని నేరమని అన్నారు. ఇలాంటి దురాగతానికి బాధ్యులైన వారందరినీ గుర్తించి, తగిన శిక్ష పడేలా చేయాలని అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఘటనలేవీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలన్నారు. దీంతో పాటు తిరుపతిలో అన్య మత ప్రచారం, తిరుమల కొండపైకి మద్యం, మాంసాహారాన్ని తీసుకెళ్లడం, టీటీడీలో అవినీతి అక్రమాలు గత కొన్నేళ్లుగా పతాక శీర్షికలవుతున్నాయని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని, హిందూ ధార్మిక విశ్వాసాలను దెబ్బతీసే కుట్ర గతంలో జరిగిన నేపథ్యంలో వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరిపించి, బాధ్యులను శిక్షించి, తిరుమల పవిత్రతను కాపాడే, భక్తుల మనోభావాలను పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కోట్లాది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశాన్ని సంచలనాత్మకంగా మార్చవద్దని రాజకీయ పార్టీలకు, ధార్మిక సంస్థలకు విజ్ఞప్తి చేశారు. పదేపదే తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు భక్తుల నమ్మకం, విశ్వాసం సడలే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంలో బాధ్యతతో వ్యవహరించి సంయమనం పాటించాలని అన్నారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నిత్యం వేంకటేశ్వర స్వామిని దర్శించుకునే లక్షలాది భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు, వారి మనోభావాలను పరిరక్షించేందుకు కృషి చేయాలని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలు...



**మహబూబాబాద్ /గార్ల /సెప్టెంబర్ 21/అక్షరం న్యూస్...**
మహబూబాబాద్ జిల్లా,కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ, పిసిపిఎన్డిటి యాక్ట్ పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం పక్కా ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలని సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, సర్వేయర్స్ తదితర సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం మండల, డివిజనల్ స్థాయిలో బృందాలు ఏర్పడి ప్రతి (15) రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు. అక్రమ నిర్మాణాలు, అక్రమ కబ్జాలను కట్టడి చేయాలన్నారు.పిసిపిఎన్డిటి యాక్ట్ ను పక్కగా అమలు చేయుటకు సంబంధిత వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య

## పిసిపిఎన్డిటి యాక్ట్‌ను పక్కగా అమలు చేయాలి...జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...



కేంద్రాలు,ప్రైవేటు ఆసుపత్రుల లో సర్వే నిర్వహించాలని, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, పక్కాగా రిజిస్ట్రేషన్ అయిన ఆస్పత్రులు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించాలని, నిత్యం పోలీస్, రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రైవేటు నర్సింగ్ హోములు, స్కానింగ్ సెంటర్స్ పై గట్టి నిఘా పెట్టాలన్నారు. అక్రమ అబార్షన్లు గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయమై కళాజాత బృందాలతో ప్రచారం నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, మాట్లాడుతూ,ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితుల ను పి.ఎం.పి ఆర్ఎంపి వైద్యుల ద్వారా వివరాలు సేకరించాలన్నారు,లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ భూములు చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలు వెంటనే చర్యలు ప్రారంభించాలని, అక్రమ నిర్మాణాలు, భూకబ్జాలు కాకుండా ముందస్తు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మహబూబాబాద్, తొర్రూర్, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, ఈ ఈ ఇరిగేషన్, సమ్మిరెడ్డి, డిపిఓ హరిప్రసాద్, ఎలక్ట్రిసిటీ ఎస్సీఈ నరేష్, ఏడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గుర్రై మృతి చెందినఅల్లం ప్రవీణ్ యాదవ్ కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి...

### జంపాల వెంకన్న సీపీఐ మండల కార్యదర్శి డిమాండ్...



**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్ 21/అక్షరం న్యూస్...**
శుక్రవారం సాయంత్రం ఉరుములు,మెరుపులతో కూడిన అకాల వర్షం కారణంగా వ్యవసాయ చేనులో పనులు చేస్తున్న పాత పోచారం గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి అల్లం ప్రవీణ్ యాదవ్ (20) పిడుగు పాటుకు గుర్రై మరణించడం బాధాకరమని సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న అన్నారు. ప్రవీణ్ యాదవ్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఈ ఘటనలో మృతుడు తల్లి కోటేశ్వరి సైతం తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని,పిడుగు పాటు కు గుర్రై మరణించిన ప్రవీణ్ కుటుంబానికి ప్రకృతి విపత్తు క్రింద 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కోటేశ్వరి కి ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించాలని, డిగ్రీ చదువుతున్న యువకుడు మృతి చెందడం చాలా బాధ కారం కావున వారి యొక్క కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రైతు సంఘు మండల కార్యదర్శి రాగం రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చర్మకారులకు ఇచ్చిన 33 ఎకరాల స్థలాన్ని పరిరక్షించాలని విజ్ఞప్తి



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
లింగాపూర్‌లో చర్మకారులకు కేటాయించిన 33 ఎకరాల స్థలాన్ని పరిరక్షించాలనితెలంగాణ ొర్మకారుల సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మి నారాయణ కు వినతిపత్రం అంద జేశారు.. అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో మేనేజర్ పార్క్ సంబంధించి అప్పటి ప్రభు త్వం 33 ఎకరాల స్థలం కేటాయిం చిందని దాన్ని పరీక్షించాలని కోరారు. దానికి స్పందించి ఎండి తో మాట్లాడతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, నాయకులు మచ్చ వనజ, పెరిక రవి,పుల్లూరు సంతోష్, సావన పల్లి వెంకటస్వామి,ఈర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత కార్యక్రమం




**జ్యోతి నగర్ సెప్టెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
స్వచ్చతా హీ సేవ -2024 కార్యక్రమంలో భాగంగా శనివారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో స్వచ్చతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గోదావరి ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో విద్యార్థినీ విద్యార్థులతో రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా , ఎన్ ఎస్ ఎస్ , ఎన్ సి సి కో ఆర్డినేటర్లు కిరణ్మయి , నరేష్ , అజయ్ తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## హిందీ పక్షోత్సవాల సందర్భంగా ఎన్టీపీసీలో హిందీ కథల పోటీ






**జ్యోతి నగర్ సెప్టెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
హిందీ పక్షోత్సవాల నిర్వహణలో భాగంగా శనివారం 11.30 గంటలకు కోల్ భవన్‌లో హిందీ కథల పోటీని ఏర్పాటు చేశారు. ఇందులో శ్రీ హెచ్ కుమార్ దలాల్, నళిన్ కిషోర్, దేవేంద్ర పాటిల్, శుభమ్, శివ కుమార్, హేమంత్ జోషి, కౌశల్ కుమార్, రంజిత్ మిశ్రా తదితరులు ఉత్సాహంగా పాల్గొని హిందీలో కథలను వినిపించారు. ఈ సందర్భంగా, ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ (ఫ్యూయల్ మేనేజ్‌మెంట్) ఏఆర్ రంజన్ దాస్ పాల్గొని అందరినీ అభినందించారు మరియు చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గురుదీప్ సింగ్ హిందీ దివాస్ సందేశాన్ని చదివి వినిపించారు. ఈ తరహా కార్యక్రమాల్లో ఎక్కువ మందిని చేర్చుకోవాలని, దీని ప్రభావం పెంచాలని కూడా సూచించారు.ఈ సందర్భంగా సీనియర్ మేనేజర్ (అధికారిక భాష) శ్రీ ఆదేశ్ కుమార్ పాండే కార్యక్రమాన్ని నిర్వహించి, సమన్వయం చేస్తూ ముఖ్య అతిథికి హిందీ పుస్తకాన్ని బహూకరిస్తూ హిందీ పక్షం సందర్భంగా నిర్వహించిన ఇతర పోటీలు, కార్యక్రమాల గురించి సవివరంగా వివరించి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పిల్లలు అన్ని పోటీల్లో పాల్గొని హిందీ పఖ్వాడాను విజయవంతం చేయాలి.

## 2019 జూన్ తరువాత వచ్చిన న్యాయవాదులందరికి హెల్త్ కార్డ్స్ వర్తింప చెయ్యాలి..... ఐలు పిలుపు



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ పెద్దపెల్లి జిల్లా కమిటీ నిర్ణయం మేరకు గోదావరిఖని ఐలు ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని కోర్టు వద్ద పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించారు. జూన్ 2019 సంవత్సరం నుండి బార్ కౌన్సిల్ లో నమోదు చేసుకున్న న్యాయవాదులకు తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ యిచ్చే హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు ఇప్పటివరకు అందుబాటులోకి రాలేదని, అందుకుగాను తెలంగాణ రాష్ట్ర లా సెక్రెటరీ కి పోస్టు కార్డుల ఉద్యమం గోదావరిఖనిలో అధ్యక్ష కార్యదర్శులు ఆసంపల్లి రవికుమార్ రామటెంకి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు శైలజ మాట్లాడుతూ, గోదావరిఖని లో దాదాపు 70మంది 2019 జూన్ తరువాత నమోదు అయిన న్యాయవాదులు ఉన్నారు వారికి నేటికీ హెల్త్ కార్డ్స్ రాలేదు అలాగే రాష్ట్రావ్యాపీతంగా వేలమంది న్యాయవాదులకు కార్డ్స్ లేవు కావున తక్షణమే 2019 జూన్ తరువాత వచ్చిన న్యాయవాదులందరికి తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ హెల్త్ కార్డ్స్ యివ్వాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గోష్క ప్రకాష్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చెందాల శైలజ మరియు ఎరుకల ప్రదీప్ కుమార్ గాదె శ్రీలత, రేష్మ సుజాత షానవాజ్ రజిత స్రవంతి నూతి సురేష్ వేణు శ్రీకాంత్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### లిసబ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్న

## బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి..



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
భారతీయ జనతాపార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు కోడూరి రమేష్ ఆధ్వర్యంలో శనివారం చేప ట్టారు. గోధావరిఖని లక్ష్మీనగర్ సెంటర్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యా రాణి హాజరై, కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష్మీ నగర్ లోని మార బట్టల షాపులు వివిధ వ్యాపార వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్న వారిని యజమానులను బిజెపిలో చేర్చుకున్నారు. కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని మరియు అందిస్తున్న పథకాలని ప్రజలకి వివరిస్తూ బిజేపి పార్టీకి మనమంతా అండగా నిలవాలని కోరారు..ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.దేశంలో నెంబర్ వన్ స్థానంలో ఉన్న పార్టీ బిజేపి అని అన్నారు.బిజేపి పార్టీ ప్రారంభించిన సబ్యత్వనమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో సబ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు...పార్టీ కార్యకర్తలందరూ సబ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ప్రతి పోలింగ్ బూత్ నుండి కనీసం 200 మందితో సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో పార్టీ శ్రేణులు సభ్యత్వ నమోదు లక్ష్యాలను స్పష్టంగా వివరించాలన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సభ్యత్వ నమోదు ప్రక్రియ ఎంతో దోహదపడుతోందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మెరుగు హన్మంతు గౌడ్ ,సభ్యత్వ నమోదు ప్రముఖ్ క్యాతం వెంకట రమణ,మండల అధ్యక్షులు కోడూరి రమేష్,గండబోయిన భూమన్న మరియు బిజేపి నాయకులు రాజ్ కుమార్ చారి,మెరుగు శ్రీనివాస్,ప్రవీణ్,గంధం అజయ్,గజ్జెల భాస్కర్,గంగరాజు,అపర్ణ,పద్మ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో తాపీ మేస్త్రి మృతి

**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 21(అక్షరం న్యూస్):**
అనారోగ్యంతో చికిత్స పొందుతూ తాపీ మేస్త్రి మృతి చెందిన ఘటన మండలంలోని వంగర గ్రామంలో శనివారం చోటు చేసుకుంటుంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన ఇల్లందుల రవి (40) తాపీ పని చేస్తూ జీవించేవాడు. గత కొద్ది నెలలుగా అనారోగ్యానికి గురైన రవి, హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు శనివారం ఆరోగ్యం క్షీణించి మృత్యువాత పడ్డాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నిరుపేద రవి కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## నిర్మాణరంగ కార్మికులకు పక్కాగృహాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలి

### భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు -మండల తలసీల్దార్లకు వినతిపత్రాలు అందించిన బృందం



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.21/ అక్షరం న్యూస్ :**
నిర్మాణరంగంలో వివిధరకాల పనులను చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కార్మి కులకు ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసి ఆదుకోవాలని ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ, తాపీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వ ర్యంలో కొత్తగూడెం, చుంచుపల్లి తహ సీల్దార్ కార్యాలయాల ఎదుట నినాదాలు చేసిన అనంతరం తహసీల్దార్లకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా కోటేశ్వర్ రావు మాట్లాడుతూ రోజూవారి కూలిపై బ్రతుకు సాగిస్తున్న భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పెద్ద భవనాలు నిర్మిస్తున్న కార్మికులకు సొంత ఇళ్ళులేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలామంది కార్మికులకు రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డులు పేర్ల నమోదుకు రేషన్ కార్డు ఉండాలనే నిబంధన విధించడంతో కార్మికులు నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికులకు పక్కాగృహాలతోపాటు, తెల్లరేషన్ కార్డులు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గుంటి రాజయ్య, రావూరి వెంకటరావు, దసారపు శివ, బియ్యని లక్ష్మీనారాయణ, చెక్క కోటేశ్వరరావు, గుంటి మల్లేష్, ఆర్ల మల్లేష్, కొరదాల వెంకటరావు, గయా ప్రసాద్, పఠాన్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ



**జఫర్ గడ్,సెప్టెంబర్21, అక్షరంన్యూస్ :**
శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వ వర్ధంతి సందర్భంగా జఫర్గడ్ మండల పద్మశాలి సేవా సంఘం తరపున జఫర్గడ్ మండల అధ్యక్షుడు డాక్టర్ మామిడాల సోమనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.ధిక్కార స్వరం కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బైరి వెంకటేశ్వర్లు, ఈరబత్తిని అంజయ్య,బైరి అంజయ్య,బైరి ప్రభాకర్,బైరి అనిల్,కొంగ యాదగిరి,కోమటి దామోదర్,ఈగ గణేష్, బైరి సత్యనారాయణ, పాము నరసింహా రాములు,చిలక మారి అశోక్,కన్న వెంకటరామ్ నరసయ్య, మంగళంపల్లి వెంకటేశ్వర్లు, బైరి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జోలికొస్తే ఖబర్దార్ నర్సింగ్ రాజ్ డిమాండ్...

**మెదక్, బ్యూరో, హత్నూర,సెప్టెంబర్,21( అక్షరం న్యూస్ ):**



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని గుండ్ల మాచునూర్ గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరా సన వ్యక్తం చేస్తూ అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉప అధ్యక్షులు దళిత రత్న సాయమోళ్ల నర్సింగ్ రాజ్ మాట్లాడుతూ ఇటీవల మెదక్ జిల్లా శివంపేట మండలం కొంతనపల్లి గ్రామంలో గుర్తుతెలియని దుండగులు అంబేద్కర్ విగ్రహం కుడి చేతి ధ్వంసం చేయడం దుర్మార్గమైన పని అంబేద్కర్ విగ్రహాల జోలికి వస్తే ఖబర్దార్ విగ్రహం ధ్వస్వం చేసిన దుండగులపై వెంటనే రాజ ద్రోహం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి శిక్షించాలి లేని వెడల దళిత సంఘాలు కూడగట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన లు చేస్తామని డిమాండ్ చేస్తూ ఒక ప్రకటనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు నాయకులు జంగయ్య శ్రీకాంత్ మహేష్ నర్సిములు సాయి లోకేష్ సాయి శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 21(అక్షరం న్యూస్):**
స్వాతంత్ర్య సమరయోధుడు, స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణవాది, నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త, తెలంగాణ సామాజిక చైతన్యానికి నిలువెత్తు నిదర్శనమైన కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వ వర్ధంతిని పురస్కరించుకొని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడుగుల కొమరయ్య, ఎదులాపురం డాక్టర్ తిరుపతి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, పల్లా ప్రమోద్ రెడ్డి, కోడూరి సుగుణాకర్, తాళ్లపల్లి వీరేశం, మూల రాము తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) సెప్టెంబరు 21:**
మహిళలు బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ కృష్ణమోహన్ అన్నారు. మండలంలోని కోమల్ల రైతు వేదిక భవనంలో ఎబ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక అక్షరాస్యత, కస్టమర్ మీట్ అండ్ క్రెడిట్ క్యాంపు నిర్వహించారు. ఈ సం దర్భంగా జరిగిన కార్యక్రమానికి బ్యాంకు జోనల్ మేనేజర్ ధరసింగ్ నాయక్ అధ్యక్షత వహించగా, రీజనల్ మేనేజర్ కృ మోహన్ హాజరై మాట్లాడుతూ బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థిక సాదికారత సాధించాలని అన్నారు. మహిళ శక్తి ద్వారా మహిళలకు గేదెలు, ఆవులు, నాటు కోళ్ల పెంపకం కోసం రుణాలు అందిస్తామని, బ్యాంకు రు ణాలు మహిళల ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీవో శ్రీనివాస్, ఎల్డీఎం శ్రీధర్, మేనేజర్ ప్రవీణ కుమార్, పీల్డ్ ఆఫీసర్ వేణు, ఐకేపి ఎపిఎం సారయ్య, సీసీలు సంపత్, రీనావతి, వీవో అధ్యక్షురాలు లలిత, మేకల వరలక్ష్మి, వీవోఏలు విజయ, సుజాత, వసంత, రాజేశ్వరి, లావణ్య, జ్యోతి, శ్యామల, స్వప్న, రజిత, బాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మేనేజ్మెంట్ మైనింగ్ ఉద్యోగాల్లో మాయాజాలం

### తప్పులతడకగా ప్రశ్న పత్రాల 'కీ' బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.21/ అక్షరం సింగరేణి న్యూస్:**
సింగరేణిలో పరీక్షలు నిర్వహించిన ప్రతిసారి తప్పులు జరిగాయని ఆరోపణలు రావడం సర్వసాదరమైందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ విమర్శించారు. సింగరేణి ఇటీవల నిర్వహించిన పరీక్షలో జరిగిన తప్పిదాలపై పరీక్ష రాసిన అభ్యర్థులతో కలిసి హెడ్ ఆఫీస్ ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు రిజర్వేషన్ తో యువకులకు ఉద్యోగ అవకాశాలు చేజారిపోయాయని, ప్రశ్న పత్రాల 'కీ' తప్పులతడకగా ఉందని ,మహిళా రిజర్వేషన్స్ మరియు , కీ లోని తప్పుల వల్ల మేనేజ్మెంట్ ట్రైనీ ఎగ్జామ్ రాసిన మైనింగ్ నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఏడు సంవత్సరాల తర్వాత మేనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్ ఉద్యోగల భర్తకి విడుదల చేసిన నోటిఫికేషన్ వల్ల నిరుద్యోగులకు నష్టమే తప్ప లాభమే లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. సింగరేణి మేనేజ్మెంట్ ట్రైని పరీక్ష నోటిఫికేషన్ ను 1.3.2024విడుదల చేసిందని , ఉద్యోగ నియామకాల వ్యవహారం అంతా ఈడిసిఐఎల్ అనే సంస్థకు అప్పగించిన సింగరేణి యాజమాన్యం , ప్రశ్న పత్రాల కీ తప్పులతడగా ఉందని స్టాండర్డ్ మైనింగ్ బుక్స్ లోని ప్రశ్నలకు కూడా కి లో తప్పులు గా చూపించారని అభ్యర్థులు ఆరోపించిన ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని, 10.9.2024 రోజు కొంతమంది నిరుద్యోగులు హైదరాబాదులోని సిఎండి బలరాం ను కలిసి కి లో తప్పులు ఉన్నాయని సరిచేయాలని విజ్ఞాపన పత్రము అందించారని, ఈ సందర్భంగా సిఎండి బలరాం సబ్జెక్టు ఎక్స్పర్ట్స్ తో తప్పులను సరిదిద్దిస్తానని అభ్యర్థులకు మాట కూడా ఇచ్చారని , మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడంతో పాటు ఫైనల్ కీ లో కొన్ని తప్పులు దొరల వల్ల నిరుద్యోగులు భారీ ఎత్తున నష్టపోతున్నారని ,కావున కాంగ్రెస్ ప్రభుత్వం, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కులు వెంటనే స్పందించి మరికొన్ని ఖాళీలను ఈ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ లో కలిపి ప్రతిభావంతులైన నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం జరగకుండా చూడాలని పోస్టుల సంఖ్యను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మేనేజ్మెంట్ మైనింగ్ ఉద్యోగాల అభ్యర్థులు వంశీ, సంతోష్, ఏ.ఎస్.ఎస్. రెడ్డి, రాజు, మహేఅజ్ష్ తదితరులు పాల్గొన్నారు

# రేపు తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) సెప్టెంబరు 21:**
కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 23 (సోమవారం) తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎండి. మోహ్సిన్ ముక్తాబ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకు ముందు ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాయంలో నిర్వహించే వారని, ఇక నుంచి ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని, మండల ప్రజలు, రైతులు ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజావాణిలో దరఖాస్తుల రూపంలో అందించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ కోరారు.

# తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం పోరాడిన నేత కొండా లక్ష్మణ్ బాపూజీ

**కరీంనగర్/చిగురుమామిడి/ సెప్టెంబర్21(అక్షరం న్యూస్)**



తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం తన జీవితకాలం పోరాడిన తొలితరం నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు వంగర మల్లేశం అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం చిగురుమామిడి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంగర మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన బాపూజీ స్ఫూర్తి రాష్ట్ర సాధన పోరాటంలో ఇమిడివున్నదన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని వారి కృషిని పద్మశాలి సంఘం నాయకులు స్మరించుకున్నారు. పద్మశాలి రాజకీయ విభాగ రాష్ట్ర అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత మాట్లాడుతూ బాపూజీ ప్రదర్శించిన నిక్కచ్చితనం, నిరాడంబరత లక్ష్య సాధనకోసం తాను కనబరిచిన పట్టుదల సమాజాన్ని ప్రభావితం చేశాయని అన్నారు. న్యాయవాదిగా, రాజనీతిజ్ఞుడుగా స్వాతంత్రోద్యమకాలం నుంచి రాష్ట్ర సాధన చివరిదశ దాకా బాపూజీ చేసిన కృషిని రేపటి తరాలకు ఆదర్శమని దాసరి ప్రవీణ్ నేత అన్నారు. ప్రజాపాలనలో టెక్స్ టైల్స్ అండ్ హ్యాండ్లూమ్ వర్సిటికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుగా మారుస్తూ నిర్ణయం తీసుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి మంచికట్ల కనకయ్య, చిగురుమామిడి గ్రామ అధ్యక్షుడు బైరి శ్రీనివాస్, నాయకులు నరాల రాజయ్య, బొల్లబొత్తిని రవీందర్, నరాల తిరుపతి, దాసరి సదానందం, ఎన్నం వెంకటేశం, మోర పద్మనాభం, వంగ శ్రీహరి, మోర కనకయ్య, దాసరి రవి, చిమ్మన నాగరాజు, బల్లు శేఖర్, సుధాకర్, మోర వీరయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పోషక ఆహారంను అందించాలి.

### మండల వైద్యాధికారి కమలహాసన్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 21:**
పోషక విలువలు కలిగిన ఆహారంను పిల్లలకు అందించినప్పుడే వారిలో ఎదుగుదల పెరుగు తు %శీ%దని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కమలహాసన్ అన్నారు. మండల కేంద్రంలో మాల్ న్యూట్రిషన్ పిల్లల కోసం శనివారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కమలహాసన్ మాట్లాడుతూ తల్లులు పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అనంతరం పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ రామ్ కిషన్, ఐసీడీఎస్ సూపర్వైజర్ సర్వసతి, నజీమా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ),సెప్టెంబరు 21:**
పౌష్టిక ఆహారం తీసుకున్నప్పుడే బాలబాలికలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అంగన్వా టీచర్లు అన్నారు. పోషణమాసం సందర్భంగా మండలంలోని కంచనపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలతో పాటు ప్రభు పాఠశాలల బాలబాలికలకు శనివారం పౌష్టిక ఆహారంపై అంగన్వాడీ టీచర్లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల బాలికలు, గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు ఆహారంగా తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే ఆరోగ్యలక్ష్మి బోజనం తప్పనిసరిగా తీస కోవాల్సిన అవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, విమల, సౌందర్య, సరోజ, మమత, వాణి, విజయ, ఏఎన్ఎం రాణి తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి లడ్డు ప్రసాద వ్యవహారంపై మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు...!

### విశ్వ హిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, సెప్టెంబర్ - 21 (అక్షరం న్యూస్):** కలియుగ వైకుంఠంగా పిలువబడే తిరుమల క్షేత్రం అయినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భక్తులు అనంతరం ఎంతో పవిత్రంగా భావించే లడ్డు ప్రసాద తయారీలో జంతువుల కొవ్వు మరియు ఇతర పదార్థాల వినియోగించినట్లు ల్యాబ్ టెస్ట్ ద్వారా బహిర్గతం కావడం ఆ స్వామి వారిని దర్శించుకునే కోట్లాది హిందువుల మనోభావాలను, హక్కులను అప్పటి పాలకమండలి పూర్తిగా దెబ్బతీయడం గా భావిస్తూ అటువంటి నెయ్యిని సరఫరా చేసిన కాంట్రాక్టు సంస్థపై ,అప్పటి పాలకమండలి మరియు, చైర్మన్ పై పూర్తి విచారణ గైకొని కోట్లాది మంది శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల విశ్వాసాలను, హక్కులను కాపాడాలని విశ్వ హిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు తెలంగాణ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇట్టి ఫిర్యాదును తెలంగాణ మానవ కమిషన్ స్వీకరించిందని ఒక ప్రకటనలు తెలిపారు.

## చిన్నారుల వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ పరిశీలన

### జిల్లా టీకాల అధికారి డాక్టర్ కె.రవికుమార్ నాయక్.



**నాగర్ కర్నూల్ జిల్లా సెప్టెంబర్ 21(అక్షరం న్యూస్ )** బిజినపల్లి మండలం లోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల కారుకొండ, లింగసానిపల్లి,తాడూరు మండల పరిధిలోని పర్వతాయపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలలో శనివారం చిన్నారులకు జిల్లావైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా టీకాల అధికారి డాక్టర్ కే.రవికుమార్ నాయక్ పరిశీలించారు.ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు.క్షేత్రస్థాయిలో పంపిణీ చేస్తున్న టీకాల నాణ్యతను పరిశీలించారు.చిన్నారులకు ప్రాణాంతక వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న వాటి వివరాలు వచ్చిన తల్లిదండ్రులు లేదా సంరక్షకులకు తప్పనిసరిగా తెలియపరచి వాటి యొక్క ఫలితాన్ని వారికి తెలియజేయాలన్నారు. తదుపరి వేసేటికా తేదీని సూచించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిడ్ లేవాల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ నారాయణ,ఆరోగ్య విస్తీర్ణ అధికారి బాదం రాజేశ్వర్, వ్యాక్సిన్ ఇంచార్జ్ డి.కుమార్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు విజయ,పద్మ యాదమ్మ, హైమావతి,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు గురై రైతు మృతి



**నాగర్ కర్నూల్ జిల్లా / తెలకపల్లి /సెప్టెంబర్ 21( అక్షరం న్యూస్ )** తెల్కపల్లి మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి లో పిడుగుపాటుకు రైతు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.శనివారం సాయంత్రం కురిసిన వర్షం తో పాటు పిడుగు పడడంతో తన వ్యవసాయ పొలంలో పనిచేసుకుంటున్న రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బోడ రాములు (47) అనే రైతు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. అక్కడే వ్యవసాయ పొలంలో పత్తి చేనులో పనిచేస్తున్న మృతుని భార్య సంజమ్మ చూసి వెంటనే చుట్టు పక్కల పొలాల్లో ఉన్న రైతులను పిలిచి సంఘటన స్థలానికి వెళ్లి చూడగా అప్పటికే రైతు రాములు మృతి చేయడం జరిగింది. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది.

## మతమా! మానవత్వమా? బెస్ట్ షార్ట్ ఫిలిం' బృందానికి సత్కారం

### అభినందించిన నియర్ అండ్ డియర్ ఫ్రెండ్లీ ఆర్గనైజేషన్



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** ఇటీవల హైదరాబాద్ లో 'బెస్ట్ షార్ట్ ఫిలిం' అవార్డు అందుకున్న 'మతమా! మానవత్వమా?' లఘు చిత్రం నటులు, సాంకేతిక బృందాన్ని శనివారం నియర్ అండ్ డియర్ ఫ్రెండ్లీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయంగా సన్మానించి, అభినందించారు. స్థానిక మార్కండేయ కాలనీలోని రెయిన్ బో పాఠశాలలో జరిగిన అభినందన సభలో పలువురు మాట్లాడుతూ వికేఆర్ ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ మీడియా ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ లో ఇటీవల జరిగిన 'షార్ట్ ఫిలిం అండ్ ఫోక్ సాంగ్స్ అవార్డ్స్-2023' ఫంక్షన్ లో గోదావరిఖనికి చెందిన దర్శకులు దామెర శంకర్, మతం కన్నా మానవత్వం మిన్న అనే కథాంశంతో స్వీయ రచన, దర్శకత్వంలో నిర్మించిన 'మతమా! మానవత్వమా?' బెస్ట్ షార్ట్ ఫిలిం అవార్డును అందుకోవడం అభినందనీయమన్నారు. చిత్ర దర్శకులు దామెర శంకర్, నటులు మేజిక్ రాజా, రాపెల్లి కుమార్ పటేల్, గజెల్లి రాజలింగు, దామెర రాజేష్, కెమెరామెన్ మెహబూబ్, మేకప్ ఆర్టిస్ట్ అంజిబాబును శాలువాలతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో నియర్ అండ్ డియర్ సంస్థ అధ్యక్షులు పీఎస్ అమరేందర్, మూల శంకర్, రామిల్ల సర్వేశ్, వేణు మాధవ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు బెందె నాగభూషణం గౌడ్, డాక్టర్ శ్రీనివాస్, మొగరం గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు స్కూల్ అసిస్టెంట్ ల సస్పెన్షన్

### ... జిల్లా విద్యాశాఖ అధికారి సి.హెచ్.వి.ఎస్. జనార్దన్ రావు

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ -21 అక్షరం న్యూస్‌బీ**

కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు స్కూల్ అసిస్టెంట్ లను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సి.హెచ్.వి.ఎస్. జనార్దన్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పి.సదానందం (ఇంగ్లీష్ ), అబ్దుల్ ఖాదరీ (బయో సైన్స్) అనే స్కూల్ అసిస్టెంట్లను 6వ తరగతి చదువుతున్న బాలికలతో తప్పుగా ప్రవర్తించిన కారణంగా జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సస్పెండ్ చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చెయ్యాలి

### మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి.మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి.



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 21 (అక్షరం న్యూస్ )** జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న డిమాండ్ చేస్తూ మాదిగల మేలుకొలుపు యాత్ర ఈనెల 19 న హైదరాబాదులో ప్రారంభమై శనివారము నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకున్నది.ఈ సందర్భంగా మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు,మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి మాట్లాడుతూ తమ జాతి హక్కుల కోసం మూడు దశాబ్దాలుగా మాదిగలు కొనసాగిస్తున్న ఉద్యమం,ఉమ్మడి రిజర్వేషన్ల విధానాన్ని వ్యతిరేకిస్తూ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మాదిగ జాతి హక్కుల ఉద్యమం రాష్ట్రం రెండుగా విడిపోయి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడి మాదిగల ఉమ్మడి రిజర్వేషన్ల కొట్లాటలో ప్రభుత్వంతో ఇంకా ఇలాగే అలాగే కొనసాగుతూ పోయితుంది.ఎస్సీ లలో తెలంగాణలోని అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలంటూ 30 ఏళ్లుగా మాదిగ ఉద్యమంలో సరికొత్త నినాదంతో తెలంగాణ విద్యార్థి ఉద్యమం నేత డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగ జేఏసీ రాష్ట్రంలో గత 11 నెలలుగా ఉద్యమం చేస్తున్నదని ఆయన అన్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం మాదిగలకు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేపడితే చాలా తక్కువ శాతం రిజర్వేషన్ అవకాశాలు మాదిగలకు వస్తుందని,వారు అన్యాయానికి రాష్ట్ర మాదిగలు గురి అవుతారు 2011లో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిన భారత ప్రభుత్వం 2021లో చేపట్ట లేకపోవడం వల్ల మాదిగలకు చాలా అన్యాయం జరుగుతుందని,అంతేకాకుండా అదే అంశంపై చర్చ జరిపి లేకపోవడం రాష్ట్రప్రభుత్వం మాదిగ జనాభా ఎంత అనే అంశంపై చర్చ జరిపి లేక రాష్ట్రంలో దళితుల జనాభా సర్వే చేపట్టి తద్వారా ఈ రాష్ట్రంలో మాదిగలు ఎంత ఉన్నారో వారికి రిజర్వేషన్ అంతా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.1994 జనాభా లెక్కల ప్రకారం ఏబిసిడి వర్గీకరణ చేపడితే ఏ కి 1% అందులో రెల్లి భావూరి చండాల మొదలగు.ఎస్సి బి మాదిగ మాదిగ ఉపకులాలకు 7 శాతం,ఎస్ ఎస్ సి మాల,మాల ఉపకులాల 6 శాతం ఆది ఆంధ్ర,మస్తీ మిథయ్యల్యార్ మొదలగునవి,1 శాతం ఉండగా,2024 ప్రస్తుతం సమగ్ర లెక్కల ప్రకారం, ఎస్సీ ఏ.రెల్లి భావూరి చండాల, దండాసి,దొంబర,మెహతారు,పాకి, మరియు ఇతరులు 1 శాతం,ఎస్ సి బి.మాదిగ మాత్రమే 12 శాతం ఎస్ఎస్సి,మాలలు మాత్రమే 6% ఎస్సీ డి ఆది ఆంధ్ర,ఎస్సీ డి ఆది ఆంధ్ర మిత్రులయ్య వార్ మస్తీ మరియు ఇతరులు 1 శాతం ఉన్నారు.కావున ప్రస్తుత జనాభా దృష్టిలో పెట్టుకొని జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణను చేపట్టి అందులో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రజా,అంబేద్కర్ సంఘాలు,దళిత,ఎమ్మార్పీఎస్ మాదిగ జేఏసీ,తెలంగాణ దండోరా, మాదిగ శక్తి,బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30 వరకు మాదిగల మేలుకొలుపు యాత్ర కొనసాగుతున్నదని కచ్చితంగా ఈ యాత్ర పై ప్రభుత్వం ఆలోచించి మాదిగలకు 12 శాతం తో రిజర్వేషన్ జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఎఫ్.రాష్ట్ర కో కన్వీనర్ బోరెల్లి సురేష్ బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ,బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయిబాబు,మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి అభి,మాదిగ జేఏసీనాయకులు కొత్తపల్లి వినోద్, మాదిగ జేఏసీ నాయకులు పరశురాములు,దళిత దండు రాష్ట్ర అధ్యక్షులు బచ్చలకూర బాలరాజు, దళిత దండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమళ్ళ మొగులయ్య, దళిత దండు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎత్తపు చంద్ర స్వామి,దళిత దండు పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు బచ్చలకూర శివ,దళిత దండు దేవరపాగా రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి రామగుండంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రోలర్ స్కేటింగ్ పోటీల ప్రారంభం







**జ్యోతి నగర్ సెప్టెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** ఎన్టీపీసీ రామగుండం జ్యోతి నగర్ టౌన్షిప్ లోని కాకతీయ ఫంక్షన్ హాల్ పక్కన స్కేటింగ్ గ్రౌండ్లో శనివారం 11 వ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలను ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లలకు క్రీడల ప్రాముఖ్యతను అందరూ తెలియజేయాలని అన్నారు. స్కేటింగ్ క్రీడ ప్రత్యేకమైనదని ఇది నేర్చుకోవడం ఎంతో కష్టం అని అన్నారు. తాము ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. పోటీలు విజయవంతం కావాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి రామగుండం స్పోర్ట్స్ కౌన్సిల్ జనరల్ మేనేజర్ మరియు అధ్యక్షుడు సంతోష్ తివారీ, జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) కెసి సింఘా రాయ్ మరియు ఉద్యోగులు కూడా పాల్గొన్నారు.ప్రారంభోత్సవం తరువాత, పాండు. చిన్నారులతో మాట్లాడారు. స్కేటింగ్ అసోసియేషన్ సభ్యులతో వివరాలు అన్ని తెలుసుకున్నారు. , వారికి ప్రోత్సాహం ప్రేరణ పదాలు అందించారు.ఈ కార్యక్రమానికి 100 మందికి పైగా చిన్నారులు హాజరయ్యారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి

### నిషేధిత గంజాయి రవాణాను అరికట్టడంలో బాధ్యతగా వ్యవహరిస్తున్న పోలీస్ అధికారుల తీరు ప్రశంసనీయం

### శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### వరదలు, పండుగలలో ప్రజలకు సేవలందించిన పోలీసు అధికారులకు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ

### పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు





**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.21/ అక్షరం న్యూస్** జిల్లాలో వరదలు, గణేష్ నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు సేవలందించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భవిష్యత్తులో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనే విధంగా నమ్మకాన్ని కలిగించారని ప్రశంసించారు. కొత్త కొత్త టెక్నాలజీలతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల ఖాతాల నుండి నగదు మాయం చేస్తున్నారని, సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలకు అనునిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వారిని అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. గుట్కా, మట్కా, జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు. రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ నివారణాచర్యలు చేపట్టాలని సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారి కదిలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు మరియు సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణీ మహిళలకు సంపూర్ణ వైద్య సేవలను సమర్థవంతంగా అందించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రతి పీ.హెచ్.సి పరిధిలో 100% గర్భిణీ స్త్రీల నమోదు పూర్తి చేయాలి బర్త్ ప్లాన్ ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ జరిగేలా చర్యలు 102 వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలు పరీక్షల తరలింపు జ్వరాలు అధికంగా ఉన్న గ్రామాల్లో ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహణ - గర్భిణీ మహిళలకు అందే వైద్య సేవల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-21 అక్షరం న్యూస్**

జిల్లాలో ఉన్న ప్రతి గర్భిణి మహిళకు సంపూర్ణమైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులలో సమర్థవంతంగా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గర్భిణీ మహిళలకు అందే వైద్య సేవల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలోని కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణీల నమోదు తక్కువగా ఉందని, వారు పరిశీలించుకుని ప్రతి గర్భిణీ స్త్రీ 100% రిజిస్టర్ అయ్యేలా చూడాలని, గర్భిణీ స్త్రీలు నమోదు కొరకు ఎల్.ఎం.పి లిస్ట్, నవ దంపతుల లిస్ట్ ప్రిపేర్ చేసి వారిని ట్రాక్ చేయాలని కలెక్టర్ సూచించారు.గర్భిణీ మహిళల జాబితా ప్రతి సూపర్వైజర్ వద్ద ఉండాలని, గర్భిణీ స్త్రీలను సూపర్ వైజర్ మానిటరింగ్ చేయాలని, బర్త్ ప్లాన్ రూపొందించుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, కనీసం 80 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరగాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న 102 వాహనాలను ఉపయోగించుకొని గర్భిణీ స్త్రీలను పరీక్షలకు పంపాలని, ఏ రోజు ఏ గర్భిణి మహిళలను పరీక్షలకు తీసుకు రావాలో జాబితా తయారు చేసుకోవాలని, ఆ జాబితా ప్రకారం గర్భిణీ స్త్రీలకు తగు పరీక్షలు నిర్వహించుటకు మాత శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం నందు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఎం.ఎల్.హెచ్.పి, హై రిస్క్ గర్భిణి కేసులను నెల ముందుగానే ఫాలో అప్ చేస్తూ అవసరమైన సమయంలో వెంటనే 108 వాహనంలో మాత శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రానికి తరలించేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీ డెలివరీ అయిన వారికి ప్రత్యేక ఏసీ రూములు (రూసుము చెల్లించే) ఉన్నాయని, అవసరమైన వారు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.విధి నిర్వహణలో సూపర్వైజర్లు సమయపాలన పాటించాలని, ఫీల్డ్ యందు డ్యూటీ సమయం ముగిసే వరకు ఉండాలని, సీనియర్ సూపర్వైజర్లు కూడా మెడికల్ అధికారి సూచనలు పాటించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రం నందు అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రణాళిక రూపొందించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఫీవర్ సర్వేలో ఎక్కువ జ్వరాలు నమోదైన గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి సహకారంతో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, వైరల్ జ్వరాల నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఎడిపిహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వాణిశ్రీ, సూపర్వైజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురై మృతి చెందిన అల్లం ప్రవీణ్ కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి....

### తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) డిమాండ్...



**మహబూబాబాద్/గార్ల /సెప్టెంబర్ 21/అక్షరం న్యూస్...**

ఉరుములు,మెరుపులతో కూడిన అకాల వర్షం కారణంగా వ్యవసాయ చేనులో పనులు చేస్తున్న పాత పోచారం గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి అల్లం ప్రవీణ్ (20) పిడుగు పాటుకు గురై మరణించడం విచారకరమని,ఈ ఘటనలో మృతుడు తల్లి కోటేశ్వరి సైతం తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని,పిడుగు పాటు కు గురై మరణించిన ప్రవీణ్ కుటుంబానికి ప్రకృతి విపత్తు క్రింద 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కోటేశ్వరి కి ప్రభుత్వమే మెరుగైన వైద్యం చేయించాలని, డిగ్రీ చదువుతున్న యువకుడు మృతి చెందడం బాధకరం కావున కుటుంబం లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్య హరి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కొండా లక్ష్మణ్ బాబు ఆశయాలను కొనసాగిద్దాం




**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 21(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాబుజి వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాబుజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరికీ ఆదర్శ ప్రియుడు తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని తృణ ప్రాయంగా వదులుకున్న మహానీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాబుజి అన్నారు భారత స్వతంత్ర పోరాట మొదలుకుని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు అనేక ఉద్యమంలో పాల్గొన్న ప్రజానాయకుడు కొండ లక్ష్మణ్ బాబు ఎమ్మెల్యేగా మంత్రిగా డిప్యూటీ స్పీకర్గా సేవలందించి ప్రజా ఉద్యమాలకు తన జీవితాన్నే అంకితం చేశారు తెలంగాణ ప్రజల కల సహకారం చేసేందుకు ఎనలేని కృషి చేశారని అన్నారు తెలంగాణ పీపుల్స్ పార్టీ స్థాపించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను చాటుతూ వచ్చారని తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఆయన నివాసం జలదృశ్యం లోనే పురుడుపోసుకుందని తెలంగాణ నినాదం ఎత్తుకున్న వారందరికీ కూడా అండగా నిలిచారు 96 సంవత్సరాల వయసులో కూడా ఎముకలు కొరికే చలిని లెక్కచేయకుండా ఢిల్లీలో జంతర్మంతర్లో తెలంగాణ కోసం దీక్ష చేసిన మహానీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాబుజి అని ఆయన బాటలోనే నడిచి కొండ లక్ష్మణ్ బాబు ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరగగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తో పాటు డాక్టర్ భీష్మ చారి,మెరుగు సారంగం, క్యాతం రాజేంద్రప్రసాద్, క్యాతం శ్రీనివాస్, తుమ్మ మధు, మల్లేశం, నాగభూషణం, వేణు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి భాస్కర్



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 21(అక్షరం న్యూస్)**

వరి పంటలో సోకిన తెగులును పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మండలం లో నీ ఓదెల, కొలనూర్ , గోపరపల్లి గ్రామాల్లో శనివారం రైతులతో కలిసి సన్న రక వరి పంటకు విపరీతమైనటువంటి తాటాకు తెగులు ఎయిర్ కుళ్ళు వ్యాధి సోకి వరి పైరు పూర్తిగా కొసలు ఎండిపోతున్నాయన వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో భాస్కర్ మాట్లాడుతూ వాతావరణంలో తేమ ఎక్కువ ఉండటం వల్ల వర్షం రోజుల తరబడి పడటం వలన పొలాల్లో పురుగు ఉధృతి ఎక్కువ అవడంతో పురుగునుండి పంటను రక్షించేందుకు యాజమాన్య పద్ధతిలో ప్రోగ్రేపాస్ ముందును రెండు మిల్లీమీటర్ల నీటితో కలిపి చల్లిపోవడం వలన పొలంలో ఉండే పచ్చదొమా పెనుబంక మొదలగు పురుగుల నుండి పంటను రక్షించుకోవచ్చని అదేవిధంగా రైతులు దిగుబడి కూడా ఎక్కువ పొందవచ్చు అని అన్నారు , ప్రస్తుత పరిస్థితుల్లో వరి పంటలో బాక్టీరియా ఎండాకు తెగులు సోకినట్లు తెలిపారు. తెగులు నివారణకు కాపర్ హైడ్రాక్సైడ్ ఎకరాకు 400గ్రా . లేదా స్ట్రెప్టోసైక్లిన్ సల్ఫేట్ 60గ్రా. మందులను పిచికారి చేసుకోవాలన్నారు. నత్రజని ఎరువుల అవసరం బట్టి తగ్గించుకోవాలన్నారు.రైతు సోదరులు అగ్గి తెగులు గమనించనట్లు ఐతే ట్రై సైక్లోజోల్ అనే మందును పిచికారి చేయాలన్నారు. మరింత వ్యవసాయ సమాచారం కొరకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ లు సంధ్య, రాకేష్ రైతులు చింతం రాజయ్య మాసనపల్లి మొండయ్య కొమరయ్య తోపాటు రైతులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం....

### కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుంది.

**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, సెప్టెంబర్ 21, (అక్షరంన్యూస్):**



పినపాక మండల కేంద్రంలో భూపాలపట్నం గ్రామపంచాయతీలో నూతన పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించారు.ముందుగా ఆయన గ్రామంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ కంటిపూడి వెంకటేశ్వరరావు తో కలిసి గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు.ఉత్తమ గ్రామపంచాయతీగా భూపాలపట్నం ఎంపిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావును, సర్పంచ్ కృష్ణంరాజు, ఉప సర్పంచ్ నిట్ట వెంకటేశ్వర్లు ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మహిళలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిన విధంగా ప్రతి హామీని అమలు పరచామని తెలియజేశారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతోపాటు, గ్యాస్ సైతం మాట ఇచ్చిన విధంగా 500 కే అందిస్తున్నట్లుగా తెలిపారు. అక్టోబర్ 2 నుండి నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లుగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలను త్వరలోనే ప్రారంభిస్తామని, నియోజకవర్గానికి 3500 సిద్ధంగా ఉన్నాయని, ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇల్లులు ప్రభుత్వం మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేస్తామని తెలిపారు. మహిళలను గృహ జ్యోతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఎవరికైనా ఎటువంటి ఆపద వస్తే తనను సంప్రదించాలని, వారికి హైదరాబాదులో ఉచితంగా ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేపిస్తామని తెలిపారు. మహిళలు అధైర్యపరవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భూపాలపట్నం గ్రామపంచాయతీలో ప్రతి ఒక్కరిని ఆనందంగా పలకరిస్తూ, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, భూపాలపట్నం మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, బండారు సాంబయ్య, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కొర్స ఆనంద్, నవాతి శీను, శ్రీనివాస్ రెడ్డి, సీతయ్య, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, డాక్టర్ దుర్గాభవాని, మండల ఏఈలు, అగ్రికల్చర్ అధికారులు, విద్యుత్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లం ప్రవీణ్ యాదవ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...

### కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి...

### అల్లం ప్రవీణ్ యాదవ్ కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్రేషియా చెల్లించాలి...

### కందునూరి శ్రీనివాస్ సిపిఎం గార్ల మండల కార్యదర్శి...



**మహబూబాబాద్ /గార్ల /సెప్టెంబర్ 21/అక్షరం న్యూస్...**

పిడుగు పాటు కు గురై మృతి చెందిన విద్యార్థి అల్లం ప్రవీణ్ యాదవ్ కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని సిపిఎం గార్ల మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉరుములు,మెరుపులతో కూడిన అకాల వర్షం కారణంగా వ్యవసాయ చేనులో పనులు చేస్తున్న పాత పోచారం గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి అల్లం ప్రవీణ్ యాదవ్ (20) పిడుగు పాటుకు గురై మరణించడం విచారకరం అన్నారు. ఈ ఘటనలో మృతుడు తల్లి కోటేశ్వరి సైతం తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. పిడుగు పాటు కు గురై మరణించిన ప్రవీణ్ కుటుంబానికి ప్రకృతి విపత్తు క్రింద 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కోటేశ్వరి కి ప్రభుత్వ మే మెరుగైన వైద్యం చేయించాలని, డిగ్రీ చదువుతున్న యువకుడు మృతి చెందడం బాధకరం కావున కుటుంబం లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## కొన్యాలలో ప్రభులింగంకు పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి...

**మెదక్, బ్యూరో, హత్నూర,సెప్టెంబర్, 21( అక్షరం న్యూస్ ):**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని కొన్నాల గ్రామంలో ప్రభు లింగం అనురాధ దంపతులకు కుమారుడు 45 రోజుల బాబు త్రి వ జ్వరంతో చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులకు పరామర్శించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ వైద్యంలో ఏదైనా నిర్లక్ష్యం వహించిన శిష్యులు రక్ష యాజమాన్యంపై చర్యలు తీసుకునేలా ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇస్తూ మనోధైర్యాన్ని ఇస్తూ పరామర్శించి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి నర్సాపూర్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి మార్కెట్ కమిటి డైరెక్టర్ గా సోమ చంద్రయ్య

**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 22 అక్షరం న్యూస్బీ**



పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా మండలంలోని రాగినేడు గ్రామానికి చెందిన సోమ చంద్రయ్యను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చంద్రయ్య రైతులకు పలు సేవలు అందిస్తూ, ప్రస్తుతం అప్పన్నపేట వ్యవసాయ సహకార సంఘం సభ్యులుగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులుగా ఉంటూ రైతులకు సేవా కార్యక్రమాలు చేపడుతున్న సోమ చంద్రయ్య ప్రతిభను గుర్తిస్తూ ప్రభుత్వం ఆయనకు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా అవకాశం కల్పించింది. తనకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా అవకాశం కల్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంత్రి శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సోమ చంద్రయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియామకం రాగినేడు గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 27 నుంచి మండల స్థాయి క్రీడోత్సవాలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 21:**

మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఈ నెల 27, 28న అండర్-14, అండర్-17 సంవత్సరాల బాలబాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక కోసం క్రీడోత్సవాలను నిర్వహిసు న్నామని మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో శనివారంవ్యాయామ ఉపాధ్యాయులతో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రీడా పోటీలలో అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనేలా పిఇటీలు చూడాలని సూచించారు. సమావేశంలో పిఇటీలు రాజేందర్, రాజయ్య, ఖుద్దూస్, చందర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.



# కన్హాలో యువ సమ్మేళనం..

## మంత్రి ఉత్తమ్ హాజరు

**రంగారెడ్డి (అక్షరంన్యూస్)**

రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతివనం లో 3 రోజుల పాటు యువ సమ్మేళనం జరుగుతుంది. రెండో రోజు ( సెప్టెంబర్ 21) జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మార్టిన్ రైజర్ (వరల్డ్ బ్యాంక్ ఉపాధ్యక్షుడు), నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సభలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ..... ప్రపంచ వ్యాప్తంగా కొన్ని చోట్ల యుద్ధ వాతావరణం ఉందని .. ఇలాంటి సమయంలో శాంతి, సామరస్యం, సద్భావన పెంచడానికి రామకృష్ణ మిషన్ చేస్తున్న కృషిని అభినందించారు. గతంలో బంజరు భూమిగా ఉన్న కన్హా ప్రాంతాన్ని అద్భుతం గా తీర్చిదిద్దామని, కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కన్హా సెంటర్ కు సహాయ సహకారాలుంటాయని అన్నారు. మెడిటేషన్, స్పిరిట్యుయల్ లో కన్హా వాళ్ళు చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. కన్హా లో కార్యక్రమాల్లో పాల్గొంటే సమాజానికి మేలు జరుగుతుందన్నారు.




**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రేపు (సెప్టెంబర్ 22) కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం జరగనుంది. హైదరాబాద్?లోని ట్రైడెంట్ హోటల్ వేదికగా ఆదివారం సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఈ భేటీకి మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు.రే ంవంత్ రెడ్డి స్థానంలో టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకమైన తర్వాత మొదటిసారి జరగనున్న ఈ సమావేశంలో పార్టీ, ప్రభుత్వానికి మధ్య కో ఆర్డినేషన్‌పై డిస్కస్ చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే, త్వరలో జరగనున్న లోకల్ బాడీ ఎన్నికలపైన ఈ భేటీలో చర్చించనున్నట్లు టాక్.కాగా, టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి పదవి కాలం ముగియడంతో మరో సీనియర్ నేత మహేష్ కుమార్ గౌడ్?ను ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అపాయింట్ చేసిన విషయం తెలిసిందే. టీపీసీసీ చీఫ్?గా ఈ నెల 15న మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది చివర్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే లోకల్ బాడీ ఎన్నికల్లోనూ మెజార్టీ సీట్లు సాధించాలని అధికార కాంగ్రెస్ పార్టీ వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగానే సీఎల్పీ భేటీకి పిలుపునిచ్చిన కాంగ్రెస్.. స్థానిక సంస్థల ఎన్నికలకు అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## రాష్ట్ర ప్రభుత్వ అక్రమాలను

# బయటపెడతాం

**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పురపాలికల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపొందించిన అమృత్ పథకంలో సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు అవినీతి చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు.సీఎం తన అధికారాన్ని ఉపయోగించి బావమరిదికి పనులు అప్పగించారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు."సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు అప్పగించారు. రూ.2 కోట్ల లాభం ఉన్న కంపెనీ రూ.1000 కోట్ల విలువైన పనులు చేస్తుందా? అమృత్ పథకంలో జరిగిన టెండర్ల వివరాలను ప్రభుత్వం బయటపెట్టడం లేదు. టెండర్లపై కేంద్రం విచారణ జరిపించాలి. ఇప్పటి వరకు జరిగిన అమృత్ పథకం టెండర్లను రద్దు చేయాలి. ఈ టెండర్ల అవినీతిపై కేంద్రానికి లేఖ రాశాం. ప్రభుత్వం చేసిన అక్రమాలన్నీ బయటపెడతాం" అని కేటీఆర్ అన్నారు.

## ఆ గ్రామాలను మున్సిపల్

# కార్పొరేషన్లో కలపాలి..



**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాలను కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వానికి సిఫారసు చేశారు.కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్, దుర్శేడు, గోపాల్ పూర్, కొత్తపల్లి మండలంలోని మల్కాపూర్, చింతకుంట, లక్ష్మీ పూర్ గ్రామాలను కొత్తపల్లి మున్సిపాలిటీని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్.ఈ గ్రామాలన్నీ కరీంనగర్ జిల్లా కేంద్రానికి కేవలం 10 కిలోమీటర్ల పరిధిలోనే ఉన్నందున అభివృద్ధి వేగంగా చేయచ్చని పొన్నం సూచించారు.

# ప్రస్తుతం రాష్ట్రంలో 'యథా రాజా తథా పోలీసులు' అన్నట్లు ఉంది: హరీశ్‌రావు

**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**



తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్రాండ్‌కు కొందరి తీరు కారణంగా అవినీతి మకిలి పడితే.. సీనియర్ పోలీస్ అధికారులు పడిన కష్టమంతా వృథా అవుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు.కొందరు పోలీసు అధికారులకు సంబంధించి అవినీతి ఆరోపణలపై వచ్చిన కథనాలపై ఎక్స్ వేదికగా స్పందించారు. యువ అఖిల భారత సర్వీస్ అధికారులకు ప్రభుత్వాలు ఆదర్శంగా ఉండి, వాళ్లకి పని పట్ల నిబద్ధత, ప్రజా సేవ పట్ల అంకితభావాన్ని నేర్పించాలన్నారు. కానీ 'యథా రాజా తథా పోలీసులు' అన్నట్లు రాష్ట్రంలో పరిస్థితి తయారైందని వ్యాఖ్యానించారు.భారాస అధినేత కేసీఆర్ ఆలోచనలతో గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దామని, ఆ ప్రక్రియలో ఎందరో తెలంగాణ సీనియర్ ఐపీఎస్ పోలీస్ అధికారుల పాత్ర కచ్చితంగా ఉందన్నారు. అలాంటి తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్రాండ్‌కు కొందరి తీరు కారణంగా అవినీతి మకిలి పడితే పోలీస్ అధికారులు పడ్డ కష్టమంతా వృథా అవుతుందన్నారు. ఒక్కసారి ఈ విషయాన్ని తెలంగాణ సీనియర్ పోలీస్ అధికారులు పునరాలోచించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి సూచించారు.

# ఎలాంటి విచారణకైనా సిద్ధం: ఏఆర్ డెయిరీ

**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**



టీటీడీకి సప్లయ్ చేసిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ పేర్కొంది.ఎలాంటి న్యాయ విచా రణకైనా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది.తామేం తప్పు చేయలేదని నిరూపిం చుకుం టామని చెప్పింది.జూన్, జులైలో టీటీడీకి పంపిన నెయ్యి అంతా అక్కడి అధికారులు తిరిగి పంపించేశారని తెలిపింది. క్వాలిటీ నెయ్యినే పం పించామని, టెస్ట్ చేశాకే లారీలు కంపెనీ నుంచి బయటికెళ్తాయని వివరించింది. టెస్ట్ రిపోర్టు కూడా లారీలతోనే టీటీడీకి పంపిస్తామని తెలిపింది.



# టార్గెట్ లోకల్ బాడీ..రంగంలోకి పీసీసీ చీఫ్ మహేష్

## జిల్లాల వారీగా సమీక్షలునేతల మధ్య గ్యాప్ పై చర్చవరంగల్

### కరీంనగర్, నిజామాబాద్ నేతలతో భేటీ పూర్తి

**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తన కార్యాచరణ ప్రారంభించారు.ఇవాళ్టి నుంచి జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి ఆయా జిల్లాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలను ఆహ్వానించి సమీక్ష చేస్తున్నారు. చిన్న చిన్న గ్యాప్ లు ఉంటే సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచిస్తున్నారు. ఈ సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షి కూడా పాల్గొంటున్నారు.ప్రతి విషయాన్ని కాంక్రీట్ గా చర్చిస్తున్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పార్టీకి పోలైన ఓట్ల శాతం.. ఎంపీ ఎన్నికల్లో ఓటమికి గల కారణాలు, తక్కువ ఓట్లు వచ్చిన నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితిపై మహేశ్ కుమార్ గౌడ్ ఆరా తీస్తున్నారు. మంత్రులు సొంత పార్టీ కేడర్ కు టైం ఇవ్వాలని, వాళ్ల కష్ట సుఖాల్లో భాగస్వాములు కావాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. పార్టీలో చేరిన కొత్త నేతలు, పాత నేతల మధ్య మనస్పర్థలు లేకుండా కలిసి మెలిసి పనిచేయాలని సూచిస్తున్నారు. ఎక్కడికక్కడ సోషల్ మీడియా విభాగాలను బలోపేతం చేసుకోవాలని సూచించారు.

# డాలర్ ఆధిపత్యానికి గండి



చమురును కేవలం డాలర్లలోనే విక్రయించాలని సౌదీ అరేబియా, అమెరికా మధ్య 1974 జూన్ 8న ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది జూన్ 9తో ఆ ఒప్పందానికి గడువు తీరిపోయింది. ఒప్పందాన్ని కొనసాగించకూడదని సౌదీ నిర్ణయించింది. ఇది ప్రపంచార్థికంపై విస్తృత ప్రభావం చూపనుంది. చమురును డాలర్లలోనే విక్రయించాలనే ఒప్పందం కుదరడానికి ముందు– అమెరికా కరెన్సీ విలువ ఆ దేశం వద్దనున్న బంగారం నిల్వలతో ముడివడి ఉండేది. దీన్ని గోల్డ్ స్టాండర్డ్‌గా వ్యవహరించేవారు. 1974లో సౌదీ తదితర అరబ్ దేశాలు చమురు ఉత్పత్తిని పరిమితం చేయడంతో ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగిపోయాయి. దాంతో అమెరికా రంగంలోకి దిగి సౌదీ అరేబియా డాలర్లలోనే చమురు అమ్మకాలు జరపాలని, మిగులు ఆదాయాన్ని అమెరికా ప్రభుత్వ బాండ్లలో మదుపు చేయాలని ఒప్పించింది. దానికి బదులుగా సౌదీకి సైనిక, ఆర్థిక సహాయం చేస్తానని ఒప్పందం కుదుర్చుకుంది. అప్పటి నుంచి సౌదీతోపాటు చమురు ఎగుమతి దేశాల సంఘ (ఒపెక్) సభ్యదేశాలన్నీ డాలర్లలోనే చమురు అమ్మకాలు జరపడంతో 'పెట్రో డాలర్' అనే పదబంధం ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతర్జాతీయ విపణిలో అనేక వస్తువుల అమ్మకాలు, కొనుగోళ్లు డాలర్లలోనే కొనసాగడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అమెరికాకు ఆధిపత్యం దక్కింది.

డాలర్‌కు గిరాకీ పెరిగిపోవడంతో ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే దాని విలువ అమాంతం పెరిగింది. అందరికీ డాలర్లు అవసరం కావడంతో, దానినే తన ఆయుధంగా మలచుకునే సౌలభ్యం అమెరికాకు ఏర్పడింది. ఉక్రెయిన్ యుద్ధం వల్ల రష్యా మీద అమెరికా ఆర్థిక ఆంక్షలు విధించడం డాలర్ ఆయుధీకరణకు నిదర్శనం. అమెరికాకు ఎదురుతిరిగే దేశాలకు డాలర్లు చిక్కకుండా చేస్తే వాటి ఎగుమతులు, దిగుమతులకు విఘాతం కలుగుతుంది. పెట్టుబడులూ ఆగిపోతాయి. డాలర్‌తో పోలిస్తే ఆ దేశాల కరెన్సీ విలువ పడిపోయి విదేశీ రుణాలపై అసలు, వడ్డీ చెల్లింపు మోయలేని భారమవుతుంది. చైనాపై అమెరికా వాణిజ్య యుద్ధం కూడా డాలర్ ఆధిపత్యానికి మరో కోణమే. దీన్ని సహించని రష్యా, చైనాలు డాలర్‌కు ప్రత్యామ్నాయంగా స్థానిక కరెన్సీలలోనే లావాదేవీలు జరపాలని నిశ్చయించాయి. బ్రిక్స్ వేదికగా డాలర్‌పై సమర శంఖం పూరించాయి. పెట్రో డాలర్‌కు సౌదీ అరేబియా స్వస్తి చెప్పడం బ్రిక్స్‌కు కలిసివస్తుంది. చమురు అమ్మకాలకు ఇక నుంచి డాలర్లతోపాటు చైనా యువాన్, ఐరోపా సమాఖ్య (ఈయు) యూరో, జపనీస్ యెన్‌లలోనూ చెల్లింపులు స్వీకరిస్తానని సౌదీ ప్రకటించింది. బిట్ కాయిన్లు, డిజిటల్ కరెన్సీలలో కూడా చెల్లింపులు స్వీకరించే అంశాన్ని పరిశీలిస్తోంది. వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు కలిసి ఉమ్మడి డిజిటల్ కరెన్సీ(సీబీడీసీ)ని వెలువరించే ప్రయత్నంలో ఉన్నాయి. సౌదీ ఇప్పటికే చైనాతో స్థానిక కరెన్సీలలో చమురు అమ్మకాలు జరపడానికి ఒప్పందం కుదుర్చుకొంది. భారత్, సౌదీలు కూడా ఇలాంటి ఒప్పందం కుదుర్చుకోవడానికి సంప్రదింపులు జరుపుతున్నాయి. పెట్రో డాలర్‌కు తెరపడటంతో అమెరికా కరెన్సీ విలువ కుప్పకూలిపోతుందా అనే సందేహం వ్యక్తమవుతోంది. అమెరికా ఆధిపత్యానికి గండి కొట్టాలని చైనా, రష్యా గట్టి పట్టుదల ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికిప్పుడు చైనా పంతం నెగ్గడం కష్టమే. 2024 జనవరి నాటికి జపాన్ తరవాత అత్యధిక అమెరికా ప్రభుత్వ బాండ్లను కొన్న దేశం చైనాయే. జపాన్ వద్ద 1.15 లక్షల కోట్ల డాలర్ల బాండ్లు ఉండగా, బీజింగ్ వద్ద 80,000 కోట్ల డాలర్ నిల్వలు ఉన్నాయి. భారత్ వద్ద కూడా 23,600 కోట్ల డాలర్ల బాండ్లు ఉన్నాయి. చైనా కనుక అమెరికా బాండ్లను ఉన్నపళాన అమ్మేస్తే డాలర్ విలువ తగ్గిపోతుంది కానీ, దాంతోపాటే చైనాకూ నష్టం వాటిల్లుతుంది. దీన్ని నివారించడానికి చైనా డాలర్లతో బంగారం కొంటోంది. 2015లో చైనా విదేశ మారక ద్రవ్య నిల్వల్లో బంగారం వాటా రెండు శాతం. 2023లో అది 4.3శాతానికి పెరిగినట్లు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) తెలిపింది. గత రెండేళ్లలో వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు కూడా బంగారం కొనుగోళ్లను పెంచాయని ఐఎంఎఫ్ ఫస్ట్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథ్ వెల్లడించారు. చైనా స్థానిక కరెన్సీలు, బంగారం, డిజిటల్ కరెన్సీల రూపంలో డాలర్‌పై బహుముఖ దాడి చేయబోతోంది. ఇతర దేశాలు కూడా తమకు అనువైన రీతిలో డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకొంటున్నాయి. చైనా, రష్యా, ఇరాన్ వంటి దేశాలు డాలర్‌కు పాతర వేయాలని చూస్తుంటే, ఇతర దేశాలు డాలర్‌పై ఆధారపడటం తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. అయినాసరే, ఇప్పుడప్పుడే డాలర్ ఆధిపత్యానికి తెరపడబోదని ఐఎంఎఫ్ గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ ఏడాది మార్చి నాటికి ప్రపంచ దేశాల వద్ద 11.45లక్షల కోట్ల డాలర్ల విదేశ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయి. వాటిలో 58.41శాతం డాలర్లేనని ఐఎంఎఫ్ వెల్లడించింది. ఒకటి మాత్రం స్పష్టం– అమెరికా రాజకీయ విధానాలు ఆ దేశంతోపాటు మిగతా ప్రపంచంపైనా విస్తృత ఆర్థిక ప్రభావాన్ని

# ప్లాస్టిక్ కవర్లలో ఆహారం వద్దు.. స్పందించిన జొమాటో సీఈఓ



ప్లాస్టిక్ వినియోగం పెరగడంపై చాలాకాలంగా ఆందోళనలు మొదలయ్యాయి. ప్రపంచాన్ని కలవరపెడుతున్న ఈ ప్లాస్టిక్ భూతం గురించి ఎందరో నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇటీవలే లైఫ్‌స్టైల్ నిపుణుడు ల్యూక్ కౌటిన్హో హాట్ ఫుడ్ ప్యాకేజింగ్ కోసం ప్లాస్టిక్ బాక్స్‌లు ఉపయోగించడం వల్ల కలిగే అనారోగ్య సమస్యల గురించి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు. వాటివల్ల కలిగే ప్రమాదాల గురించి తీవ్ర ఆందోళనలు వ్యక్తంచేశారు. అంతే కాదు ఫుడ్ డెలివరీలు అందించే సంస్థలను ట్యాగ్ చేశారు. ప్లాస్టిక్ కవర్లు, బాక్సుల్లో వేడి ఆహారపదార్థాలు వేయడం ఆరోగ్యానికి చాలా ప్రమాదం అని కౌటిన్హో తెలిపారు. "ఆహారం వేడిగా ఉండాలని ఆర్డర్ పెట్టే ప్రతీ యూజర్ కోరుకుంటారు. దీంతో రెస్టారంట్లు ఫుడ్‌ను ఎక్కువ వేడి చేసి అలానే ప్లాస్టిక్ బాక్స్‌ల్లో అందిస్తారు. ఇది చాలా ప్రమాదకరం. ఇలాంటి ఆహారం తినడం వల్ల అనారోగ్యం బారినపడతారు" అని ఇన్‌స్టా వేదికగా పోస్ట్ చేశారు. ఇలాంటి ఫుడ్ తీసుకుంటే వచ్చే సమస్యల గురించి ప్రస్తావించారు. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లను ట్యాగ్ చేస్తూ.. "స్విగ్గీ, జొమాటో, రెస్టారంట్లు, బయోడిగ్రేడబుల్ నాన్– ప్లాస్టిక్ బాక్స్‌ల్లో ఫుడ్ డెలివరీలు అందించేలా మీ భాగస్వాములతో కలసి పనిచేయండి. ఇప్పటికే చాలా రెస్టారంట్లు ప్లాస్టిక్ వినియోగించకుండానే ఫుడ్ ఆర్డర్లు అందిస్తున్నాయి. ఈ మార్పు తెచ్చే సత్తా మీకుంది" అని రాసుకొచ్చారు. దీనిపై జొమాటో సీఈఓ దీపిందర్ గోయల్ స్పందించారు. "ఇలాంటి ఆలోచన తీసుకొచ్చినందుకు ధన్యవాదాలు. నాన్– ప్లాస్టిక్ వైపు మారేందుకు ప్రయత్నం చేస్తాం. ఇకపై సురక్షితమైన ఆహార ప్యాకేజింగ్ అందించే రెస్టారంట్లను హైలైట్ చేస్తాం. ఇది కస్టమర్లకు ఉపయోగకరంగా ఉంటుంది" అని సమాధానమిచ్చారు. అంటే ఇకపై జొమాటోలో ప్యాకింగ్ విషయంలోనూ ప్రత్యేక ఎంపికలు ఉండనున్నట్లు తెలుస్తోంది.

# అమాయకుల జాబితా!



శ్రీకృష్ణదేవరాయల వారి సభ జరుగుతోంది. ఒక అరబ్ దేశస్థుడు వచ్చి... తనను తాను గుర్రాల వర్తకుడిగా పరిచయం చేసుకున్నాడు. సంచిలోంచి ఏదో చిత్రం తీసి రాజుకు చూపించాడు. అది ఓ అందమైన, బలమైన అరేబియన్ గుర్రానికి సంబంధించింది. రాయలవారికి బాగా నచ్చింది. సమావేశ మందిరం బయటకు వచ్చి, అక్కడున్న గుర్రాన్ని చూశారు. 'నాకు ఇలాంటివి ఓ ఇరవై కావాలి' అన్నారు రాయలు. 'యాభైవేల బంగారు నాణేలు అవుతాయి. ముందు పదివేల బంగారు నాణేలు ఇవ్వండి. మూడు రోజుల్లో గుర్రాలను మీకు అందించి, మిగతా సొమ్ము తీసుకుంటాను' అన్నాడు ఆ వర్తకుడు. ఎలాగైనా వాటిని సొంతం చేసుకోవాలనుకున్న రాయలు మరో ఆలోచన చేయకుండా వర్తకుడికి పదివేల బంగారు నాణేలు ఇప్పించారు. పది రోజులు గడిచాక ఓరోజు రాయలవారికి గుర్రం సకిలింపు వినిపించింది. అప్పుడు ఆ వర్తకుడి విషయం గుర్తొచ్చింది. ఇంతలో తెనాలి రామలింగడు, రాజుకు ఎదురుగా కూర్చొని ఏదో రాస్తూ కనిపించాడు. 'ఏం రాస్తున్నావు రామలింగా?' అని అడిగారు రాయలు. 'మన రాజ్యంలోని అమాయకుల పేర్ల జాబితా మహారాజా!' అన్నాడు రామలింగడు. 'ఏదీ నాకోసారి చూపించు...' అంటూ అతడి చేతిలోని పత్రాన్ని తీసుకుని చూశారు. మొదటి పేరు 'శ్రీకృష్ణదేవరాయలు' అని ఉంది. 'ఏంటీ... నేను అమాయకుడినా?' అని అడిగారు రాయలవారు. 'ముక్కూ మొహం తెలియని వ్యక్తికి పదివేల బంగారు నాణేలు ఇచ్చి, మోసపోయిన మీరు అమాయకులేగా ప్రభూ!' అన్నాడు రామలింగడు. 'ఏమో... ఆ వర్తకుడు నేడో... రేపో... వస్తాడేమో... రాడని నువ్వెలా చెప్పగలవు?' అని కాస్త కోపంగానే అన్నారు రాయలు. 'ప్రభూ అతడు ఒకవేళ వస్తే... మీ పేరు చెరిపేసి... ఆ స్థానంలో ఆ వర్తకుడి పేరు రాస్తా' అని అన్నాడు తెనాలి. రాయలవారికి రామలింగడి మాటల అంతరార్థం అర్థమైంది. 'నిజంగానే నేను కాస్త తొందరపాటుతో వ్యవహరించాను. ఇకపై ఆలోచించకుండా, ఆస్థానంలోని తెనాలిలాంటి తెలివైన వ్యక్తుల సలహాలు, సూచనలు తీసుకోకుండా ఏ ముఖ్యమైన నిర్ణయమూ తీసుకోను' అని తన మనసులో అనుకున్నారు. కాసేపు రాజు మౌనంగా ఉండిపోవడంతో... ఆ జాబితాలో ఆయన పేరు చెరిపేసి 'వాస్తవాలను గ్రహించారు కాబట్టి. ఇప్పుడిక మీరు అమాయకులు కాదు' అన్నాడు రామలింగడు. రాయలవారు నవ్వుతూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# బొబ్బట్లతో... ఏడాదికి రూ.18 కోట్లు!



అతడు... పన్నెండేళ్లకే పనిలో చేరాడు. వయసు పెరిగేకొద్దీ మనసుకు అనిపించింది చేయడం మొదలుపెట్టాడు. కానీ ఎందులోనూ ఊహించిన ఫలితం కనిపించలేదు సరికదా ఇంకా ఏం చేస్తే జీవితంలో స్థిరపడొచ్చు అనే తపన మొదలైంది. చివరకు చిన్న ప్రయోగం చేశాడు. అదే ఇప్పుడతడికి కోట్ల రూపాయల్ని తెచ్చిపెడుతోంది. ఆ నిత్య శ్రామికుడి పేరు కేఆర్ భాస్కర్... అతడు చేసిన ప్రయోగం...బొబ్బట్ల తయారీ. అవును... బొబ్బట్లూ, సంప్రదాయ చిరుతిళ్లనూ అమ్ముతూ ఏడాదికి దాదాపు పద్దెనిమిది కోట్ల రూపాయల లాభాలను అందుకుంటూ ఎందరికో స్ఫూర్తినిస్తున్నాడీ కన్నడ వ్యాపారి.

ప్రాంతాన్ని బట్టి బొబ్బట్టును హోళిగె, ఒబ్బట్టు, పూరన్‌పోలీ, భక్ష్యం, పోలె... అంటూ రకరకాల పేర్లతో పిలుస్తాం. పండుగలూ, పూజలూ, ప్రత్యేక వేడుకల సమయంలో వడ్డించే ఈ బొబ్బట్టుపైన రెండు చెంచాల నెయ్యి వేసుకుని తింటే ఎంత కమ్మగా ఉంటుందో భోజన ప్రియులకే తెలుసు. అలాంటి బొబ్బట్టును 'భాస్కర్స్ మనె హోళిగె' పేరుతో దాదాపు పాతిక రకాల రుచుల్లో అందిస్తూ ఏడాదికి పద్దెనిమిది కోట్ల రూపాయల టర్నోవరు సాధిస్తున్నాడు భాస్కర్. నిజానికి భాస్కర్ జీవితం చిన్నప్పటి నుంచీ ముళ్లదారే. అతడి స్వస్థలం కర్ణాటకలోని కుందాపూర్. తండ్రి చిన్నప్పుడే కుటుంబాన్ని వదిలేసి వెళ్లిపోవడంతో తల్లి లచ్చమ్మ షెట్టి భాస్కర్‌ను తీసుకుని బెంగళూరుకు మకాం మార్చింది. అప్పటికి కేవలం అయిదో తరగతి మాత్రమే పూర్తిచేసిన భాస్కర్ ఆర్థిక పరిస్థితుల కారణంగా తనకెంతో ఇష్టమైన చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టేసి... ఓ హోటల్‌లో క్లీనర్‌గా చేరాడు. అక్కడ బల్లలు తుడుస్తూ, పాత్రలు తోముతూ తనకొచ్చిన జీతాన్ని తెచ్చి తల్లి చేతిలో పెట్టేవాడు. భాస్కర్‌కు డ్యాన్సంటే చాలా ఇష్టం. అందుకే రోజంతా హోటల్‌లో పనిచేస్తున్నా సరే.. ఖాళీ దొరికినప్పుడల్లా దగ్గర్లోని ఓ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్లిసరదాగా నేర్చుకునేవాడు. బదులుగా తనకు వచ్చిన డ్యాన్స్‌ను అక్కడున్న పిల్లలకూ నేర్పించేవాడు. ఏడెనిమిదేళ్లు గడిచేసరికి సొంతంగా ఏదయినా చేయగలిగితే ఇంకాస్త ఎక్కువ సంపాదించొచ్చనే ఆలోచనతో చిన్న పాన్‌షాప్‌ను పెట్టాడు. ఎవరూ సరిగ్గా రాక దాన్ని మూసేయాల్సిన పరిస్థితి వచ్చింది. చివరకు మిగిలిన డబ్బుతో చిన్న బండిని పెట్టుకుని పానీపూరీ, చాట్ అమ్మేవాడు. వాటితోనూ పెద్దగా ఆదాయం రాలేదు. పైగా ఆ బండినీ ఎవరో దొంగిలించారట. ఉన్న ఒక్క ఆధారమూ పోవడంతో జీవితం మళ్లీ మొదటికి వచ్చింది. దాంతో ఏదయినా కొత్తగా చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ నిర్ణయమే అతడి జీవితాన్ని మలుపుతిప్పింది. పాతిక రుచుల్లో తయారుచేస్తూ...తమ దగ్గర బొబ్బట్లకు ఉన్న ఆదరణను గుర్తించిన భాస్కర్ ఇంట్లోనే వీటిని తయారుచేసి ప్యాకెట్లలో పెట్టి బెంగళూరు చుట్టుపక్కల ప్రాంతాల్లోని దుకాణాలకు వేయడం మొదలుపెట్టాడు. కొన్నిరోజులకు ఓ ఛానల్‌లో వంటలపోటీ జరుగుతుంటే సరదాగా పాల్గొన్నాడు. అక్కడ బొబ్బట్లను నాలుగైదు రుచుల్లో తయారుచేసి చూపించడంతో భాస్కర్ గురించి అందరికీ తెలిసింది. ఆ ప్రోగ్రాంను చూసిన స్నేహితుడు..రుచి, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూబొబ్బట్లకూ ఓ బ్రాండ్ సృష్టించమంటూ సలహా ఇవ్వడంతో ధైర్యం చేసి 'భాస్కర్స్ మనె హోళిగె' పేరుతో చిన్న స్టోర్‌ను తెరిచాడు. కల్తీలేని పదార్థాలతో రకరకాల రుచుల్లో బొబ్బట్లను చేయడంతో...ఆహార ప్రియులు ఫిదా అయిపోయారు. సంవత్సరాలపాటు తాను పడిన



కష్టానికి ఫలితం కనిపించడంతో దీన్ని విస్తరించేందుకు సిద్ధమైన భాస్కర్... చాలా తక్కువ సమయంలోనే కర్ణాటకలో ఇరవైమూడు స్టోర్లను ఏర్పాటు చేసే స్థాయికి చేరుకున్నాడు. తరువాత మహారాష్ట్రలోనూ 'పూరన్‌పోలీ ఘర్' పేరుతో ఆరు స్టోర్లను తెరిచి మరికొన్నింటిని ఫ్రాంచైజీలుగా ఇచ్చాడు. లైవ్ కిచెన్ ఏర్పాటు చేసి... పైనాపిల్, పనస, కొబ్బరి, డ్రైఫ్రూట్స్, కోవా, చాక్లెట్, స్పైసీదాల్.. ఇలా పాతిక రుచుల్లో అప్పటికప్పుడు వేడివేడిగా బొబ్బట్లు తయారుచేసేందుకు షెఫ్‌లను నియమించాడు. అదనంగా స్వీటూహాటూ కలిపి దాదాపు నాలుగు వందల రకాల చిరుతిళ్లనూ అమ్ముతున్నాడు. వీటన్నింటితోనే ఏడాదికి పద్దెనిమిది కోట్ల రూపాయల టర్నోవరును అందుకుంటున్నాడు.

# విద్యార్థుల బోధన ఫీజులు తక్షణమే విడుదల చేయాలి

**- ఉపకార వేతనాలు విడుదల చేయకుండ విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమాడుతున్న ప్రభుత్వం..**
**- ఫీజులు చెల్లించలేదనే సాకుతో ప్రైవేట్ కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వటం నిరాకరిస్తే సహించం.. ఏఐఎస్ఎఫ్**




**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 21 (అక్షరంన్యూస్): ఖమ్మం :** ప్రభుత్వం బోధన ఫీజులు ఉపకార వేతనాలు బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం గిరిప్రసాద్ భవన్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ ...రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న పిజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రూ. 7500 కోట్ల పైగా రూపాయలు పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో డిగ్రీ పీజీ , ఇంజనీరింగ్, బీఈడీ, ఎంబీఏ , బీఫార్మసీ వివిధ టెక్నికల్ రంగాలకు సంబంధించిన విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు ఆయా కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారని ఆయన అన్నారు. ప్రవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను మనోవేదన గురి చేస్తూ మీ స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ రాలేదు కావున మీ కళాశాల ఫీజు మొత్తం కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని చెప్పి కరాకండిగా చెప్పి దౌర్జన్యాన్ని ప్రదర్శిస్తున్నారని, ఇదేమిటి అని విద్యార్థులు అడగగా దాష్టకంగా చూపిస్తున్నారన్నారు. బోధన ఫీజులు ఉపకార వెతనాల బకాయిలు నాలుగేళ్లుగా విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల దొంద వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. ఈ విద్యా సంవత్సరానికి గాను 7500 కోట్లకు చేరుకున్నాయి దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారింది అని అన్నారు. ఎక్కడ టోకెన్లు అక్కడే ప్రభుత్వం ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన దాదాపు టోకెన్లను అక్కడే ఉన్నాయి అన్నారు.గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబించిందో ఈ ప్రభుత్వం కూడా అదే విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం 270 రోజులు పాలనలో విద్యా రంగానికి ఒరిగిందేమి లేదని ఆయన అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న పీజీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రైవేట్ కళాశాలలు ఫీజుల చెల్లించలేదనే సాకుతో విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే సహించమని, విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వని కళాశాలల ముందు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ రాకేష్ జిల్లా నాయకులు ప్రతాప్ గణేష్ సునీల్ సాబీర్ రవికుమార్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ గేమ్‌కు ఎంపిక తల్లాడ యూనివర్సల్ విద్యార్థులు

**- విద్యార్థులను అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ టీ కె ప్రసన్నన్**




**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 21( అక్షరంన్యూస్):** ఈ నెల 19,20 తారీఖున డాన్ బాస్కో పాఠశాల నందు జరిగినటువంటి మండల స్థాయి పాఠశాలల ఆటల పోటీల ఎంపిక లో తల్లాడ యూనివర్సల్ పాఠశాల కు చెందిన 13 మంది బాలికలు 11 మంది బాలురులు ఎంపిక అయ్యారు. దివ్యశ్రీ(వాలీబాల్ సీనియర్స్) అనుశ్రీ(కబడ్డీ సీనియర్స్) శైలజ( ఖో ఖో సీనియర్స్ ) జిగీష (ఖో ఖో జూనియర్స్) గౌతమి( ఖో ఖో జూనియర్స్) వేదవతి (ఖో ఖో జూనియర్స్ ) భార్గవి (కబడ్డీ జూనియర్స్ ) శ్రీజ (షాట్ పుట్ జూనియర్స్ ) భార్గవి. 100 మీటర్స్ రన్నింగ్, జిగీష (లాంగ్ జంప్ జూనియర్ ) భార్గవి లాంగ్ జంప్ జూనియర్స్, కీర్తి . లాంగ్ జంప్ సీనియర్స్ ఎంపిక అయ్యారు. బాలుర విభాగం లో గోపిచంద్ . వాలీబాల్ సీనియర్స్) హరిదీప్ (కబడ్డీ సీనియర్స్) జహీర్ . కబడ్డీ సీనియర్స్) అరవింద్ (ఖో ఖో సీనియర్ )కౌశిక్ . ఖో ఖో సీనియర్,వెంకట్ సాయి రెడ్డి . ఖో ఖో జూనియర్స్, జగత్ సాయి.కబడ్డీ జూనియర్స్,మహేష్ వాలీబాల్ జూనియర్స్,అఖిల్ . వాలీబాల్ జూనియర్స్ ,హరిదీప్ .లాంగ్ జంప్ సీనియర్, 100 మీటర్స్ సీనియర్ లో ఎంపిక అయ్యారు. పాఠశాల నుండి ఈనెల 24,25 వ తారీకు జరిగే నాలుగు మండలాల స్థాయి క్రీడలకు వీరు ఎంపికవడం చాలా గర్వకారణంగా మరియు ఆనందంగా ఉందని, ఎంపికైనటువంటి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ టీ కె ప్రసన్నన్, పి ఇ టీ నాగేశ్వర్, మోహన్, యాకుబ్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల బాధ్యత తల్లిదండ్రులది కూడా..







**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 21(అక్షరం న్యూస్):** ఓదెల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం మరియు పి టీఎం ప్రధానోపాధ్యాయురాలు వి పద్మ అధ్యక్షతతో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ షేక్ మరియు ఎంఎస్ఓ ఎండి అజుముద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అకాడమీ మానిటరింగ్ అధికారి షేక్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ముఖ్యమైనదని విద్యార్థులు సెల్ ఫోను వాడకుండా చూసుకునే బాధ్యత కూడా తల్లిదండ్రులని సెల్ ఫోను ఇంట్లో ప్రతి ఒక్కరికి ఒక భాగమైనదని దానివల్ల విద్యార్థుల.చదువు కు కొంచెం ఇబ్బందిగా ఏర్పడుతుందని దాన్ని ప్రతి ఒక్క తల్లి తండ్రి గమనించాలని ఉపాధ్యాయులు విద్యార్థులను మంచి విద్యను నేర్పి ప్రయోజకులను తయారు చేస్తారని విద్యార్థులు ఏ రంగంలో అయితే నైపుణ్యత కలిగి ఉంటుందో అటువైపు ప్రయాణిస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆ దిశకు ప్రతి విద్యార్థి ప్రయత్నం చేయాలని ఒక విద్యార్థి ప్రయోజకుడు అయితే తనకు చదువు చెప్పిన గురువు తల్లిదండ్రులు ఎంతో సంతోషిస్తారని ప్రతి విద్యార్థి చదువుపై శ్రద్ధతో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు అదేవిధంగా తల్లిదండ్రులు ఇంటిలో రీడింగ్ కార్నర్లు ఏర్పాటు చేసుకోవాలి. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత వహిస్తే తప్పకుండా విద్యార్థులు చదువులో ముందుంటారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు, బ్రేక్ ఫాస్ట్ అందేలా అవకాశం ఇవ్వగలరని కోరారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.పద్మ మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులందరూ ప్రతి తరగతిలో 100% హాజరయ్యే విధంగా తల్లి దండ్రులు కూడా సహకరించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు 10 జిపిఏ సాధించే విధంగా కష్టపడి చదవాలన్నారు . అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ లో ముఖ్య అతిథులు, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు కలిసి వంకాయ,టమాట, మిర్చిమొక్కలను నాటారు.

# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం

**- మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి**




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 21 / అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత - హీ - సేవా - 2024 కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా 13 వ వార్డు శివాజీనగర్ లో జీవీవీ పాయింట్ వద్ద చెత్తను బయట వేయకుండా ముగ్గులు వేసి సెల్ఫీ పాయింట్ నిర్వహించారు. అదేవిధంగా 13 వ వార్డు లక్ష్మినగర్ బటర్ ఫ్లై పార్కులో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేస్తామన్నారు. పారిశుద్ధ్య నిర్వాహణతో పాటు పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ యాలాల లావణ్య, శ్వేత బాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జొన్నాడ లక్ష్మీ, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



**చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 21( అక్షరం న్యూస్):** చొప్పదండి పట్టణం లో శనివారం రోజున స్వాతంత్ర్య సమరయోదులు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు, పద్మశాలి ముద్దుబిడ్డ, కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమం ని ఘనంగా నిర్వహించారు. నేతన్నల కొరకు విశేషంగా కృషి చేశారని ప్రత్యేక తెలంగాణ కోసం బాపూజీ అహర్నిషలు చేసిన కృషిని పద్మశాలీయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అద్యక్షులు దండె రాజయ్య, ఉపాధ్యక్షులు వల్లాల నగేశ్, పవర్,లూం యాజమాన్య సంఘం అద్యక్షులు ఎన్నం మునిందర్, కౌన్సిలర్స్ మహేశుని సంధ్యమల్లేశం, దండె జమునక్రిష్ణ, దండె లింగన్న, ఎలిగేటి తిరుపతి, చేనేత సహకార సంఘం అద్యక్షులు అనుమల్ల నర్సయ్య, పెంటి భూమయ్య, సిరిపురం జనార్ధన్, కళ్యాడపు శ్రీనివాస్ జక్కని మల్లేశం, పవర్ లూం కార్మీక సంఘం అద్యక్షులు మారంపల్లి నాగభూషణం, చేనేత సహకార సంఘం కార్మీకులు తదితరులు పాల్గొన్నారు.

## రోషమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 21 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు మాతృమూర్తి రోషమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ శనివారం హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వరద బాధితులకు అండగా నిలిచిన వైరా శ్రీ సాయి వాసవి భజన బృందం

**- జిల్లా కలెక్టర్‌కు 14 వేల రూపాయలు చెక్కు అందించిన భజన బృందం సభ్యులు..**



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 21 (అక్షరంన్యూస్):** ఖమ్మంలో ఇటీవల కురిసిన వర్షాలకు వచ్చిన వరదలకు పెద్ద ఎత్తున ప్రజలకు నష్టం జరిగింది. వరద బాధితుల కోసం జిల్లా కలెక్టర్ నేను నా ఖమ్మం కోసం అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందని అందులో భాగంగా వైరాలోని శ్రీ సాయి వాసవి భజన బృందం 14000 వేల రూపాయలు చెక్కును శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి శ్రీ సాయి వాసవి భజన బృందం సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి భజన బృందం అధ్యక్షులు నూకల అన్నపూర్ణ, వైరా మున్సిపాలిటీ 5 వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత నందిగామ సుజాత గజ్జల మణి రాయల విజయలక్ష్మి మిట్టపల్లి సుధా సంగిశెట్టి గోమతి, వైరా గాంధీనగర్ వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుదాం

**- కౌన్సిలర్ మాదినేని సునీత..**




**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 21 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరి ధిలోని 5 వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమం అవార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ చేపట్టారు, ఈ సందర్భంగా వార్డు లో రోడ్డు పక్కన ఉన్న చెట్లను తొలగించడంతోపాటు డ్రైనేజీలను శుభ్రపరచడం చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ స్వచ్ఛభారత్ లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మన ప్రాంతాలను మనం శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది వెంకట్రావు గజ్జల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల 16 రూపాయల ధర పలికిన వినాయకుడి లడ్డు

**- గత సంవత్సరం వినాయకుని లడ్డురూ,81,500**





**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) సెప్టెంబరు 21:** రఘునాథపల్లి మండలంలోనే గత 33 సంత్సరాల నుండి అతి పెద్ద వినాయక విగ్రహన్ని మం డల కేంద్రంలోని బ్యాంకు స్ట్రీట్లో నెలకొల్పడం, 13వ రోజుననే నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తుంది. మండల కేం ద్రంలో 13 రోజుల పాటు పూజలందుకున్న వినాయకుడి లడ్డు కోసం శనివారం సాయంత్రం నిర్వహించిన వేలం పాటలో వి గ్రహ దాత మండల కాంగ్రెస్ అద్యక్షుడు కోళ్ల రవిగౌడ్ కుమార్తె సాయిదుర్గ రూ.2 లక్షల 16 రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు. గతంలో ఈ కుటుంబమే 81,500 దక్కించుకోగా నేడు 2 లక్షల16 రూపాయలకు దక్కించుకున్నారు, అనంతరం పూలతో అలంకరించిన వాహనంలో భారీ వినాయక విగ్రహన్ని కమిటీ సభ్యులతో పాటు యువకులు ఉత్సాహంగా బ్యాండు మేళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్మణికంఠ, కోళ్ల వెంకటయ్య-వెంకటమ్మ, కోళ్ల సాయికుమార్- సుష్మ,కోళ్ల రవిగౌడ్-స్వప్న దంపతులతో పాటు నిర్వహక కమిటీ సభ్యులు బొల్లం రంజిత్, కొన్నె సతీష్, నిఖేష్. రాజీవ్, సంతోష్, రఫీ, జహంగీర్, హరినాథ్, ఆకులమహేష్, కందుల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**- వంగర ప్రభుత్వ ఉన్నత శ్రేణి ఆసుపత్రి వైద్యాధికారిణి రుబీనా**



**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 21(అక్షరం న్యూస్):** ప్రతి మంగళవారం నిర్వహించే 'ఆరోగ్య మహిళా' కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వంగర వైద్యాధికారిని డాక్టర్ రుబీనా అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో శనివారం దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులు హెచ్ఐవి ఎయిడ్స్, క్షయవ్యాధి, క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రుబీనా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, వైద్యాధికారుల సూచన మేరకు ఆరోగ్య మహిళ కేంద్రంలో మహిళలకు అందించే వైద్య సేవలు వివరించినట్లు తెలిపారు. మహిళలకు వచ్చే ఆరోగ్య సమస్యలపై మంగళవారం వంగర ఉన్నత శ్రేణి ఆసుపత్రిలో జరిగే ఆరోగ్య మహిళ కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరూప, శ్యామల, రాణి, స్వరూప, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అండగా ఉంటాం

**- కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 21 / అక్షరం న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు తాము అండగా ఉంటామని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి వెల్లడించారు. శనివారం మణికొండ మున్సిపాలిటీ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని ప్రధానోపాధ్యాయుడు దశరథ్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామకృష్ణారెడ్డి హాజరై తల్లిదండ్రులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు నేర్పిన అంశాలలో విద్యార్థులు తిరిగి నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. వారిలో చదువుకుంటే కలిగే లాభాలను వివరిస్తూ వారికి ప్రేరణ నుంచి చదివించాలని సూచించారు. ఈ మేరకు పాఠశాలలో నెలకొన్న సమస్యను కౌన్సిలర్ కు వివరించారు పరిష్కరించడం జరుగుతుందని కౌన్సిలర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏర్పుల కుమార్, గంగాధర్, శ్రావణ్ కుమార్, ఆరిఫ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి





**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 21 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విధి నిర్వహణలో ఈసం లోకేష్ (45) అనే హెడ్ కానిస్టేబుల్ గుండెపోటు కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కొనిజర్ల పోలీస్ స్టేషన్ లో ఈసం లోకేష్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా శుక్రవారం రాత్రి 8 గంటలకు పోలీస్ స్టేషన్ లో డ్యూటీలో చేరాడు. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో లోకేష్ గుండెపోటుతో అస్వస్థకు గురై స్టేషన్ లోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిఐ సాగర్ ఎస్ఐ సూరజ్ పోలీస్ సిబ్బంది స్టేషన్ కు చేరుకొని అంబులెన్స్ లో ఆసుపత్రికి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. లోకేష్ మృతి వార్తను తెలుసుకున్న కుటుంబీకులు స్టేషన్ వద్దకు వచ్చి బోరున విలపించారు మృతదేహాన్ని పోస్టుమార్టంకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మైలార్‌దేవ్ పల్లి డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

**- ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 21 / అక్షరం న్యూస్ :** మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని బాబులు రెడ్డి నగర్ లో ఆయన అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిసి రవి కుమార్ , ఈ నాగేందర్, జలమండలి అధికారులు విద్యుత్ అధికారులు బస్తివాసులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువ గండ్లు పూడ్చడంలో అలస్యం

**- బాధ్యత రహితంతో మరోసారి గండి..**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 21 (అక్షరంన్యూస్):** ఖమ్మం:- నాగార్జునసాగర్ ఎడమ కాలువ పాలేరు రిజర్వాయర్ క్రింది భాగంలో పడిన భారీ గండిని పూడ్చడం లో అధికారుల బాధ్యత రహితం, అలసత్వం హడావుడి పనులు మూలం గా మరోసారి గండి పడింది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. రైతుల పంటలను ప్రకృతి కాపాడాల్సిన పరిస్థితి నెలకొంది అని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి గండ్లు పూడ్చి ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో రెండు లక్షల ఎకరాల పంటలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఆగస్టు 31 సెప్టెంబర్ 1 తేదీల్లో కురిసిన అతి భారీ వర్షాలకు సాగర్ ఎడమ కాలువకు గండ్లు పడిన అధికారులు సకాలంలో స్పందించి డ్యామేజ్ సరిగా అంచనా వేయకపోవడం తో మట్టి కట్ట మాత్రమే కట్టుకు పోయింది అని మరమ్మతులు ప్రారంభం అలస్యం చేయడం హడావుడి పనులు తో మరోసారి సాగర్ ఎడమ కాలువ గండ్లు పడింది అన్నారు.

ఖమ్మం జిల్లాలో రెండు లక్షల ఎకరాల ఆయకట్టు పంటలు తీవ్ర ఎండల నేపథ్యంలో సాగునీరు లభించక ఎండిపోయే దశకు వచ్చాయని కొన్ని మండలాల్లో వరి పంట పొట్ట దశలో ఉందని యుద్ధ ప్రాతిపదికన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మరమ్మతులు పూర్తి చేయాలని లేకపోతే అతి భారీ వర్షాలు నష్టం కంటే ఖమ్మం జిల్లాలో పంటలు ఎండిపోయి భారీ నష్టం జరిగే అవకాశం ఉందని జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు వ్యక్తిగత బాధ్యత తీసుకొని సాగర్ గండ్లు పూడ్చే పనులు పూర్తి చేయాలని ఆగస్టు 15 ముఖ్యమంత్రి ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు నీళ్ళు సాగర ఎడమ కాలుకి విడుదల చేసి మధిర సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలో పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.

# అన్నారుగూడెంలో పోషక మాస ఉత్సవాలు..





**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 21 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం లోని అంగన్వాడి కేంద్రం ఐదు లో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అన్నారుగూడెం సెక్టార్ సూపర్వైజర్ కె.సత్యావతి పోషకాహారం ప్రయోజనాల గురించి గర్భిణీలు బాలింతలకు అవగాహన కల్పించారు. వయసుకు తగ్గ ఎత్తు, బరువు తక్కువగా ఉన్న పిల్లలకు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలని తల్లులకు సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఇమ్మడి పద్మ, ఆర్.సైదమ్మ, పి.కోటేశ్వరి, కె.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరంలో అవ్వకు అన్నం పెడదాం కార్యక్రమం





**- వృద్ధులకు స్వయంగా వడ్డించిన హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డి. రాంబాబు.**

**- ధాతలకు కృతజ్ఞతలు తెలిపిన బహుజన అభ్యుదయ సేవా సమితి సభ్యులు**

**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 21 (అక్షరంన్యూస్):** వైరా మండలం, గన్నవరం గ్రామంలో అవ్వకు అన్నం పెడదాం కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన అభ్యుదయ సేవా సమితి నిర్వాహకులు ఆదూరి ఆనందం, మణి చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు చేయాలంటే చాలా కష్టంతో కూడుకున్న పని అని అన్నారు. గన్నవరం గ్రామంలో ఉన్న వృద్ధులకు ఒక పూట అన్నం పెట్టి వారి వారి మోములో సంతోషాన్ని చూసి ఆనందిస్తున్నారని అన్నారు. బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఆదూరి మణి మాట్లాడుతూ మా కుటుంబ పనులు మేము చేసుకొంటూ వారంలో కొంత సమయాన్ని వృద్ధుల సేవకు కేటాయించి అనేకమంది దాతలను కలుసుకొని విరాళాలు సేకరించి ఒక పూట నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం కొనసాగించడం కోసం దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బహుజన అభ్యుదయ సేవా సమితి, హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ ఈ రోజు వృద్ధులకు భోజనం ఏర్పాటు చేయడానికి ఆర్థిక సహాయం అందించిన దాతలు హైదరాబాద్ కి చెందిన రఘు,ప్రవీణ్, మధు లకు కృతజ్ఞతలు తెలియజేసారు. రఘు, ప్రవీణ్, మధు లకు ఈ కార్యక్రమం గూర్చి తెలియజేయగానే స్పందించి మేము కూడా సహకరిస్తామని వెంటనే తమ ఔదర్యాన్ని చూపించారు అని ఈ సందర్భంగా వారిని అభినందించారు. హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు, బహుజన అభ్యుదయ సేవా సమితి జాయింట్ సెక్రటరీ మోదుగు వినోద్ కుమార్ మాట్లాడుతూ వైరా మండలంలో ఎన్నో గ్రామాలు ఉన్నా మీ గ్రామాన్ని ఎన్నుకున్నామని, ఈ అవకాశాన్ని మీరు ఉపయోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్ రావు, పాస్టర్ ఆదూరి రమణయ్య పాల్గొన్నారు.

# రైల్వే మాజి ఉద్యోగి హత్య కేసులో ఒకరి అరెస్టు




**- హత్య కేసులో A1. నిందుతుని అరెస్ట్ చేసిన పెద్దపల్లి పోలీసులు.**

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 21 అక్షరం న్యూస్:** కలవేన లక్ష్మయ్య s/o ఓదెలు, age: 60 సం. లు, ముదిరాజ్, SCCL రిటైర్డ్ ఎంప్లాయ్ r/o కొత్తపల్లి v/o పెద్దపల్లి మండలం.

**నేర వివరములు :** పిర్యాది కలవేన సాయి కృష్ణ, s/o రాజేశం, వయసు:30 సం.లు, Caste: ముదిరాజ్, Occ: వ్యవసాయం r/o కొత్తపల్లి (v) గారి తండ్రి గారు అయిన మృతుడు కలవేన రాజేశం తండ్రి: లచ్చయ్య, 68 సం.లు, Occ: రిటైర్డ్ SCR రైల్వే ఉద్యోగి r/o కొత్తపల్లి (v) గారిని భూవివాదాలు మనసులో పెట్టుకొని తేది: 19.09.24 రోజున మధ్యాహ్నం సుమారు 12:30 నుండి 1:00 మధ్యలో ప్రాంతంలో తన పొలం దగ్గర మోటార్ సైకిల్ పెట్టి పనులు చూసుకుని తిరిగి ఇంటికి వెళ్ళు క్రమంలో మోటార్ సైకిల్ దగ్గరికి వచ్చి స్టార్ట్ చేసుకుని వెళ్ళు క్రమంలో నిందితుడైన కలవేన లక్ష్మయ్య తండ్రి: ఓదెలు, 60 సంవత్సరాలు రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి అనునథుడు మరియు ఇతని ఇద్దరు తమ్ముళ్ల కలవేన మల్లయ్య మరియు రాజయ్య లు కలిసి గొడవ పెట్టుకొని పథకం ప్రకారం కర్రతో వెనుక నుండి తలపై కొట్టి చంపినారని ఫిర్యాదు.

దానితో SI, లక్ష్మణ్ కేసు నమోదు చేయగా, ఆతర్వాత కేసు దర్యాప్తులో భాగంగా పెద్దపల్లి CI, ప్రవీణ్ కుమార్ గారు కేసు ను దర్యాప్తు చెయ్యడం జరిగింది. కుటుంబ సభ్యుల మరియు సాక్షులను విచారించి నిందితుడిని తేది: 19.09.2024 నాడు మద్యాహ్నం కొతపల్లి గ్రామంలో అతని ఇంటి వద్ద పట్టుకోవడం జరిగింది మరియు ఈరోజు రిమాండ్ కు పంపడం జరుగుతుంది. నేరం చేసిన విధానం నేరస్తుడైన కలవెన లక్ష్మయ్య రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి ఇతని సొంత గ్రామం కొత్తపల్లి ప్రస్తుతం తన భార్య, కూతురు, ఇద్దరు కొడుకులు తో కలిసి మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం తీగల్పహాడ్ లో ఉంటున్నారు. ఇతనికి ఇద్దరు తమ్ముళ్ళు కలవేన రాజయ్య మరియు మల్లయ్య వీరు కొత్తపల్లి గ్రామంలోనే ఉంటూ వ్యవసాయం చేసుకొని జీవిస్తూ ఉంటారు. వీరికి ముగ్గురికి కొత్తపల్లి గ్రామంలో పలు సర్వే నెంబర్లు వ్యవసాయ భూములు కలవు. వీరికి పాలివారైనా మృతుడు కలవేన రాజేశం రైల్వే రిటైర్డ్ ఉద్యోగి ఇతనికి కూడా వీరి పక్కనే వ్యవసాయ భూములు మరియు ఇల్లు కలవు. గత 15 సంవత్సరాల నుండి వీరికి ఈ భూముల సరిహద్దుల విషయంలోనూ ఇంటి దగ్గర భూములు సరిహద్దుల విషయంలోనూ పలు వివాదాలు నడుస్తున్నవి. చాలాసార్లు పెద్ద మనుషులలో పంచాయతీలు అయినవి కోర్టులో కూడా కేసులు నడుస్తున్నవి. అయినప్పటికీ మీరు వివాదం అలాగే ఉంది. ఈ క్రమంలో కలవెన లక్ష్మయ్య మరియు ఇతని ఇద్దరు తమ్ముళ్ళు, కలవెన రాజేశంపై కక్ష పెంచుకొని ఈ భూ వివాదాలు వారికి అనుకూలంగా మార్చుకోవడం కోసం మరియు కేసుల నుండి ఉపశమనం పొందడం కోసం అతన్ని అడ్డు లేకుండా చేసుకుంటేనే వీరి సమస్యలు పరిష్కారం అవుతాయని భావనతో ఎలాగైనా అతన్ని చంపాలని కుట్ర పన్ని, అవకాశం కోసం ఎదురుచూస్తుండగా తేదీ 19.9. 24 రోజున లక్ష్మయ్య తన తల్లి కి మందులు తీసుకొద్దామని కొత్త పెల్లికి రాగా అదే రోజు మృతుడైన రాజేశం తనతో వివాదమున్న కలవేన రాజయ్య భూమి దగ్గర కొలిపిస్తున్నాడని సమాచారం తెలుసుకొని వీరు ముగ్గురు అన్నదమ్ములు కలుసుకొని ఇదే అదునుగా భావించి రాజేశం తన భూమికి దగ్గరలో ఉన్న రోడ్డుపైన మోటార్ సైకిల్ పార్కింగ్ చేసి తన పొలం పనులు చూసుకొని తిరిగి వస్తుండగా, వీరు ముగ్గురు అన్నదమ్ములు మాటు వేసి పథకం ప్రకారం రాజేశంతో వాగ్వివాదం చేసుకొని ముందే ఏర్పాటు చేసుకున్న కర్రతో లక్ష్మయ్య వెనుకవైపు నుండి తలపై కొట్టగా బండి పై నుండి కింద పడిన రాజేశం ను అదే కర్రతో తలపై పలుమార్లు లక్ష్మయ్య మరియు మల్లయ్య ఇద్దరు కలిసి కొట్టగా మృతుడు అక్కడికక్కడే మరణించినాడు. వెంటనే లక్ష్మయ్య మల్లయ్య మరియు రాజయ్య ముగ్గురు అక్కడి నుండి పారిపోయినారు. తేది 20.09.2024 నాడు నమ్మదగిన సమాచారం మేరకు మధ్యాహ్నం నేరస్థుడు లక్ష్మయ్య కొత్తపల్లి గ్రామంలోని తన ఇంటి వద్దకు వచ్చినాడని తెలిసి సిఐ ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో వెళ్లి లక్ష్మయ్యను పట్టుకొని పంచ సమక్షంలో విచారించగా అతను భూ వివాదాలు మనసులో పెట్టుకొని తన తమ్ముళ్ళతో కలిసి రాజేషంను చంపినట్లు నేరం ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి నేరం చేయడానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ మరియు కర్రను మరియు అతని రక్తపు బట్టలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో కలవేన రాజయ్య మరియు మల్లయ్య లు పరారీలో ఉన్నారు. కేసు విచారణలో వారి పట్టుబడిన అనంతరం కేసు పూర్తి వివరాలు తెల్వాల్సి ఉంది.

సాక్ష్యాధారాలను సేకరించి కేసును ఛేదించి నిందితుని పట్టుకున్న పెద్దపల్లి CI, ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బందిని పెద్దపల్లి ఏసీపీ అభిందించడం జరిగింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609